RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 220 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | బుధవారం, ఫిబ్రవరి,25, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 220 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Wednesday, February,25,2026 | PAGES : 8 RS : 4 /- |


## ప్రధాని తన ఇమేజ్ కోసమే

# ఒత్తిడికి తలొగ్గారు



- అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారన్న రాహుల్ గాంధీ
- వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- రైతులు, టెక్స్‌టైల్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన
- భోపాల్ సభతో దేశవ్యాప్త కిసాన్ సమ్మేళన్‌లకు కాంగ్రెస్ శ్రీకారం..

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగిపోయారని ఆయన ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారత్ అమెరికా నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారు. బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమెరికా, తమ నుంచి పత్తి కొనాలంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తోంది" అని రాహుల్ విమర్శించారు. "తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే నరేంద్ర మోదీజీ ఒత్తిడికి తలొగ్గారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఈమెయిళ్లు, వీడియోలతో సహా కీలక ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ఇంకా బయటపెట్టలేదని ఆయన తెలిపారు.

## లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేతలు






**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన నలుగురు సీని యర్ నాయ కులు జనజీవనంలోకి వచ్చారు. మంగ ళవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్ష ంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలి ట్ బ్యూరో సభ్యుడు (పీబీ ఎం)తిప్పిరి తిరుపతి అలి యాస్ దేవ్ జీఅలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమి టీ సభ్యుడు (సీసీఎం) మల్లా రాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణరాష్ట్ర కమి టీ కార్యదర్శి బడేచొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్,రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్ సీఎం) నూనె నరసింహా రెడ్డిఅలియాస్ గంగన్నఅలి యాస్‌ర న్నాదాదాఉన్నారు. లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతోమావోయిస్టుతెలంగాణ రాష్ట్ర కమిటీని పూ ర్తిగానిర్వీర్యం చేసినట్లు పోలీసులు ప్రకటించారు. తెలంగాణప్రభుత్వపునరావాస పథకం ప్రకారం తిప్పి రి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25లక్షలు, మల్లా రాజి రెడ్డిపైరూ.25లక్షలు, చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు.



## చిన్నారిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపిన తల్లి..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** హైదరాబాద్ పరిసర ప్రాంతమైన బౌరంపేట్ లో దారుణం చోటు చేసుకుంది. తల్లే తన రెండు నెలల చిన్నారిని అత్యంత క్రూరంగా హత్య చేసింది. ఏడుస్తున్నాడనే కారణంతో అమానుషంగా చిన్నారిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపడం ఇప్పుడు టాప్ టాపిక్ గా మారింది. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన రాజేంద్ర ఆదివాసీ (21), తన భార్య మమత అహిర్వార్ (20)తో కలిసి బౌరంపేట్‌లోని సనారెల్లి అపార్ట్మెంట్స్ నిర్మాణ ప్రదేశంలో కార్మికులుగా పని చేస్తున్నారు.

## తైవాన్‌లో భూకంపం



తైపీ: తైవాన్‌లో మంగళవారం స్వల్ప భూ కంపం చోటుచేసుకు ంది. తైవాన్ ఈశాన్య కౌంటీ యిలాన్ తీరంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు వాతావరణ విభాగం తెలిపింది. భూకంప కేంద్రం 66.8 కి.మీ (41.5 మైళ్లు) లోతులో, కౌంటీ ప్రభుత్వ స్థానం నుండి 16.9 కి.మీ దూరంలో మరియు తీరప్రాంత జలాల్లో ఉందని పేర్కొంది. భూకంపం ధాటికి రాజధాని తైపీలో భవనాలు కొద్దిసేపు కంపించాయి. తైవాన్ రెండు టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉందని మరియు భూకంపాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపింది.


## 'నవ కేరళ' సర్వేను నిలిపివేయాలన్న...

# హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే..



'నవ కేరళ సిటిజన్ రెస్పాన్స్ ప్రోగ్రామ్' ను నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. ఈ కార్యక్రమం అభివృద్ధి మరియు సంక్షేమ చర్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి, ప్రజలను చేరుకోవడం మరియు అభివృద్ధిని తెలిపేచొరవగా అభివర్ణించింది. "తమ సంక్షేమ కార్యక్రమం క్షేత్రస్థాయిలో పనిచేసిందా లేదా అని ప్రభుత్వం విచారించడంలో తప్పులేదు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చి లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కార్యక్రమానికి కేటాయించిన రూ.20కోట్ల ఖర్చుకు సంబంధించిన స్టేటస్ నివేదికను సమర్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. పిటిషనర్ ముబాస్‌కు కోర్టు నోటీసు జారీ చేసింది. రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన కార్యక్రమాన్ని నిలిపివేయడమే కాకుండా, తత్ఫలితంగా వచ్చే ఆర్థిక కేటాయింపులు, బడ్జెట్ చర్యలపై స్టే విధించడానికి హైకోర్టు ప్రభుత్వ వ్యవహారాల్లోకి చొరబడిందని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌లో పేర్కొంది.

## మారిన కేరళ రాష్ట్రం పేరు



న్యూఢిల్లీ : కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేబినెట్ ఆమోదించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం తెలిపారు. ఏప్రిల్-మే నెలలో కేరళ ఎన్నికలు జరగడానికి ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది. 2024, జూన్ 24న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా రాష్ట్రాన్ని కేరళంగా పేరు మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి తీర్మానాన్ని సమీక్షించిన హోంశాఖ కొన్ని సాంకేతక మార్పులను సూచించినందున కేరళ అసెంబ్లీ రెండవసారి తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్ర కారందక్షిణాది రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని డిమాండ్ చేస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మలయాళంలో రాష్ట్రాన్ని కేరళం అని పిలుస్తా రని,స్వాతంత్ర్య పోరాట సమయం నుండి మలయాళంమాట్లాడే కమ్యూనిటీల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపించిందని అన్నారు.

## ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?


# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

### ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగా ణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు.

## ఇరాన్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్...



టెహ్రాన్ : ఇరాన్ ఆర్మీ హెలికాప్టర్ మంగళవారం కూలిపోయింది. ఈ ఘటనలో పైలెట్, కో పైలెట్ సహా నలుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు దక్షిణంగా 3 30కి.మీ దూరంలో ఉన్న డోర్చే పట్టణంలో ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ప్రధాన వైమానిక స్థావరం, అణు కేంద్రం ఉన్నాయి. ఈ అణు కేంద్రంపై గతేడాది జూన్‌లో ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ హెలికాప్టర్‌ను శిక్షణ కోసం వినియోగిస్తున్నారని, శిక్షనిస్తుండగా కూరగాయల మార్కెట్‌పై కూలిపోయిందని ఇరాన్ అధికారులు తెలిపారు. ప్రమాదంలో సిబ్బందిసహా మార్కెట్‌లోని ఇద్దరు వ్యక్తులు మరణించారని అన్నారు.

## అడవిపందులను విపత్తుగా ప్రకటించిన నేపాల్



నేపాల్ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో పంటలను తీవ్రంగా నష్టం చేస్తున్న అడవి పందుల విషయంలో రైతులకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. పొలాల్లోకి వచ్చినష్టంకలిగిస్తే వాటిని తరిమి కొట్టడం, బంధించడం లేదా చంపేయడానికి కూడా అనుమతి ఇస్తూ అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఏడాది పాటు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. సుమారు రెండు వారాల క్రితం కోతుల విషయంలోనూ ఇలాంటి ప్రకటనే చేసిన నేపాల్ ప్రభుత్వం, ఇప్పుడు అడవి పందులను కూడా 'వ్యవసాయానికి నష్టం కలిగించే జంతువుల' జాబితాలో చేర్చింది.

# మాజీ మంత్రి మల్లారెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురు..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కా జ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కుత్బు ల్లాపూర్ మండలం జీడిమెట్లలోని వివాదాస్పద భూమి సర్వే వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తెలంగాణహైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ మల్లారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజరియాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.భూమి వ్యవహారంలో సర్వే ఇప్పటికే పూర్తయిననేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తేల్చి చెప్పింది. జీడిమెట్ల సర్వే నెంబర్ 82లో ఉన్న 2.22 ఎకరాల భూమికి సంబంధించి తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది.

# తమిళనాడులో మరో కొత్త రాజకీయ పార్టీ..



**చెన్నై,ఫిబ్రవరి 24:** తమిళనాడులో మరో కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం కానుంది.. కొత్త పార్టీ ప్రకటించారు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వీకే శశికళ.. రామనాథపురం సభలో కొత్త పార్టీని ప్రకటించారు శశికళ.. త్వరలోనే పార్టీ పేరు ప్రకటిస్తానని వెల్లడించారు శశికళ.. మనం కొత్త రాజకీయ అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాం. ఈ పార్టీ పేదలు, అణగారిన వర్గాలు మరియు సామాన్య ప్రజల కోసం పనిచేస్తుంది అని శశికళ పేర్కొన్నారు. పార్టీ ద్రవిడ ఉద్యమాన్ని అనుసరిస్తుందని, ఎంజీఆర్,జయలలిత వంటి నేతల బాటలో నడుస్తుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో శశికళ కొత్త పార్టీ జెండాను కూడా ప్రవేశపెట్టారు. ఈ జెండా నలుపు, తెలుపు, ఎరుపు రంగులను కలిగి, పెరారిగ్నార్ అన్నా, ఎంజీఆర్, జయలలిత చిత్రాలను కలిగి ఉంది.అయితే, 2016లో జయలలిత మరణం తర్వాత మంత్రులు, ఎమ్మె ల్యేలు శశికళను ముఖ్యమంత్రిగా గూర్చికోరినప్పటికీ, ఆమె నిరాకరిం చిందని.. పన్నీర్‌సెల్వం ముఖ్యమంత్రిగా కొనసాగినట్లు తెలిపారు.

# తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

## పార్టీ శ్రేణులకు బండి సంజయ్ కీలక పిలుపు



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కలు చేశారని రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధిచెబుతామన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ఇవాళ బండి సంజయ్ పాతబస్తి భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తామన్నారు. రాష్ట్రంలో హిందూ ధర్మం పరిరక్షణ కోసం పని చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఎంఐఎం బూట్లు నాకుతూ బతుకుతున్నాయని ఇది ఓ బతుకేనా అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీల్లో ఉన్న హిందూ నాయకులు ఆలోచించుకోవాలని తాను ఎవరిని రెచ్చగొట్టడం లేదని వాస్తవాలు చెబుతున్నానన్నారు.

కెబినెట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై చర్చ జరగడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోయడానికి తప్ప దేనికి పనికిరారని విమర్శించారు.వాటిని పట్టించుకోవద్దు కాంగ్రెస్ పాలనలో ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు.

మా దేవాలయాలను కాపాడండి అంటూ మెజారిటీ హిందూ సమాజం బిచ్చం ఎత్తుకునే పరిస్థితి వచ్చిందని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలారా.. రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. సోషల్ మీడియాలో వచ్చే పనికిమాలిన విమర్శలను పట్టించుకోవద్దు. సనాతన ధర్మంపై, హిందూ దేవాలయాలపై దాడులను తిప్పికొట్టేందుకు మళ్లీ యుద్ధం మొదలుపెట్టా ల్సిన సమయం వచ్చిందన్నారు. మన ధర్మ రక్షణకై సమర శంఖం పూరిద్దాం.. కాషాయ జెండా పట్టుకొని తరలిరండి..రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుదామని పిలుపునిచ్చారు.

# పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల లోపు విద్యార్థుల హాజరు కావచ్చు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :ఇంటర్మీడియట్, ఎస్ఎస్ సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్రారంభమైన తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతి ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్ పిలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మంగళవారంవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయాని కన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్స్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. ఈ సారి మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను




ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో సిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తో కలిసిమేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 151 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒక లక్ష 35 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, హై పవర్ కమిటీని ఏర్పాటు చేసి పూర్తి బందోబస్తుతో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు, సిసి కెమెరాలు ఏర్పాటు, వైద్య సదుపాయం, శానిటేషన్ ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షల సమయానుకూలంగా అదనపు బస్సులను కేటాయిస్తున్నట్లు వివరించారు. పదవ తరగతి పరీక్షలకు కూడా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఏర్పాటు పూర్తి చేస్తామని తెలిపారు.

# సమస్యలపై పోరాటంతోనే ప్రజలతో బలమైన అనుబంధం

## - మల్కాజిగిరిలో బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ పిలుపు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆదేశాల మేరకు 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026' కార్యక్రమాన్ని మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడినప్పుడే నాయకులు, ప్రజల మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుందని, అదే పరస్పర విశ్వాసానికి పునాది అవుతుందని అన్నారు. రక్తసంబంధం కంటే వర్గ సంబంధం, పార్టీ సంబంధమే గొప్పదని, కాషాయ వర్గానికి చెందిన ప్రతి కార్యకర్త పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. ఒక కార్యకర్తకు ఆపద వచ్చినప్పుడు అందరూ అండగా నిలవాలని, మన మధ్య కడుపునిండా మాట్లాడుకునే స్నేహ బంధాలు ఉండాలని పిలుపు నిచ్చారు. శత్రువుతో పోరాడేటప్పుడు అందరూ కలిసికట్టుగా, రాజీ పడకుండా పోరాడాలని



పేర్కొన్నారు. సెలయేర్లు అన్నీ కలిసి గోదావరిగా మారినట్లు, ఈ శిక్షణ తరగతులు, సమావేశాలు అన్నీ కలిసి ప్రజల విశ్వాసం పొందే దిశగా దోహదపడాలన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడి వారికి మంచి పరిపాలన అందించడమే బీజేపీ కర్తవ్యమని అన్నారు. అదే విధంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు, రామ మందిర్ అయోధ్య నిర్మాణం వంటి జటిలమైన సమస్యలు పరిష్కారమయ్యాయని, దేశానికి సుపరిపాలన అందుతుందని, భారత ఔన్నత్యం పెరిగిందని పేర్కొన్నారు. అధికారం ఉంటేనే ఆశించిన లక్ష్యాలను సాధించగలమని, కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాలు ఉన్న ఈ కాలంలో వాటిని అధిగమించే సత్తా సంపాదించుకోవాలని సూచించారు. "గెలుపే గీటురాయి" అని స్పష్టం చేస్తూ, నాయకులు--కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని కోరారు. మనందరం అన్నదమ్ముల్లా పరస్పరం గౌరవించుకుంటూ రాజీలేని పోరాటం చేద్దామని పిలుపు నిచ్చారు.

# మల్లాపూర్‌లో బస్తీబాట..., సమస్యలకు శరవేగ పరిష్కారం





**మల్లాపూర్, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ చేపట్టిన 'బస్తీబాట' కార్యక్రమం ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారం చూపించే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ బస్తీబాట కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారం అందిస్తున్నారు. ప్రజలు వ్యక్తం చేసిన ప్రతి సమస్యను శ్రద్ధగా విని, హామీలకే పరిమితం కాకుండా అమలు దశలోకి తీసుకెళ్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. మల్లాపూర్ డివిజన్‌లో నీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కార మార్గంలో ముందుకు తీసుకెళ్తున్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వేగవంతంగా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతగా నిలుస్తుంది. ఇది కేవలం రాజకీయ పర్యటన కాదని, ప్రజలతో కలిసిన పాలన. ప్రజల మాటే మార్గం, ప్రజల బాధే బాధ్యత" అనే నినాదంతో నెమలి అనిల్ కుమార్ మల్లాపూర్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మల్లాపూర్ ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ బస్తీబాట కార్యక్రమం నిజమైన సేవా రాజకీయానికి ప్రతీకగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మిల్లర్ల సిఎంఆర్‌లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

## - ఎఫ్‌సీఐ నిబంధనలపై సమీక్షలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** : ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఫ్‌సీఐ అమలు చేస్తున్న పేర్ యావరేజ్ క్వాలిటీ (ఎఫ్ఏక్యూ) నిబంధనలు, సిఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) స్వీకరణ విధానం, నమూనాల పరిశీలన ప్రమాణాలు, తిరస్కరణకు సంబంధించిన కారణాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎఫ్‌సీఐ అధికారుల వద్ద ఎఫ్ఏక్యూ నిబంధనలకు సంబంధించిన వివరణలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు సమర్పిస్తున్న సిఎంఆర్‌లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. అలాగే ఎఫ్‌సీఐకి



సరఫరా చేయాల్సిన సిఎంఆర్‌ను నిర్ణీత గడువు తేదీ లోపు పూర్తి చేయాలని రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సుగుణ బాయి, ఎఫ్‌సీఐ డిఎం రూపేష్ కుమార్, ఎఫ్‌సీఐ (క్యూసి) మేనేజర్ శంకర్ నాయక్, డిపో మేనేజర్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై వేధింపులు..., కేసు నమోదు

కుషాయిగూడ, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ) :కుషాయిగూడలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-×× అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు అనుమతితో ఒక మహిళ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడకు చెందిన ఓ మహిళకు నీలం కళ్యాణ్ అనే వ్యక్తి నుంచి తీవ్ర బెదిరింపులు వస్తున్నట్లు ఆరోపిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటికే అతనిపై ఒక కేసు నమోదు కాగా, ఆ కేసు ప్రస్తుతం కోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే కేసు కొనసాగుతున్న సమయంలోనే మరోసారి కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపు సందేశం పంపినట్లు ఆమె ఆరోపించారు. దీంతో న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఈ నెల 11న అనుమతి మంజూరు చేయగా, కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో క్రైం నం. 113/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 351 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇక పోతే నీలం మంజుల అనే మహిళ భర్త




చనిపోవడంతో ఆమె కుమారుడు నీలం కళ్యాణ్ తో కుషాయిగూడలో నివాసం ఉంటుంది. చిన్నతనంలో తండ్రి చనిపోవడంతో నీలం కళ్యాణ్ జల్సాలకు అలవాటు పడి పలువురిని మోసం చేశాడు. ఇందులో భాగంగా గతంలో అవసరాల నిమిత్తం నీలం మంజుల, నీలం కళ్యాణ్‌లు సదరు మహిళ వద్ద రూ. 4 లక్షలు అప్పుగా తీసుకొని మోసం చేశారని సమాచారం. డబ్బులు తిరిగి చెల్లించాలని ఆమె కోరగా, ఆమెపై తప్పుడు కేసు బనాయించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దేశాభివృద్ధిలో భాగస్వామ్యమవుతూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తాం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026' జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మంగళవారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, రావుల పృథ్వి, చక్రధర్, భాస్కర్, నరేష్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ మూల సిద్ధాంతాలైన 'ఏకాత్మ మానవవాదం' 'అంత్యోదయ' లక్ష్యాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలపరచేందుకు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు



అందించిన మార్గదర్శకాలు కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో భాగస్వామ్యమవుతూ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# కాప్రా సర్కిల్ రెవిన్యూ సిబ్బంది 'గైర్హాజరు'...

## - కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కదలని ఫైళ్లు... - సమాచారం లేకుండానే అధికారుల సెలవులు - పెండింగ్‌లో మ్యుటేషన్లు, ట్యాక్స్ అసెస్‌మెంట్లు




**కాప్రా, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ కార్యాలయంలో రెవిన్యూ అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా ప్రధాన అధికారులు కార్యాలయానికి రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలు నరకం చూస్తున్నారు. ముందస్తు సమాచారం లేకుండానే అధికారులు సెలవుపై వెళ్లడంతో పౌర సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. కార్యాలయంలో ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపులు, న్యూ అసెస్‌మెంట్, మ్యుటేషన్ వంటి కీలక పనులు అధికారుల సంతకాలు లేక పెండింగ్‌లో పడిపోయాయి. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ధృవపత్రాలు జారీ చేయాల్సిన అధికారులు లేకపోవడంతో ఫైళ్లు ఇంచి కూడా కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యమైన అధికారులు సెలవులో ఉన్నప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో సర్కిల్ ఉన్నతాధికారులు విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తూ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తాత్కాలిక బాధ్యతలను మరొక అధికారికి అప్పగించకపోవడం వల్లనే సమస్యలు పేరుకుపోతున్నాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కాప్రా నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. 280 డివిజన్ జగద్గిరిగుట్టకు చెందిన రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది. చికిత్సకు సరిపడ డబ్బులు లేక కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2 లక్షల సీఎం సహాయనిధి నుంచి ఎల్ఓసిని మంజూరి చేయించారు. ఈ పత్రాలను మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనంత్ చారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# సంపాదకీయం

## రైతులకు కలిసి రాని కాలం

పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంఘారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెట్టించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కోనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది.

# కాప్రాలో డబుల్ పిటిఐఎన్ ల జారీపై ముగ్గురు అధికారులపై శాఖాపరమైన విచారణ


File No.C/VE/0058/2023/CI-2, EVDM

PROCEEDINGS OF THE COMMISSIONER, GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

PRESENT: SRI R.V. KARNAN, IAS COMMISSIONER, GHMC

No. e-326274/V4/Vig.A/GHMC/2024-2 Dated: 15.06.2025

Sub: GHMC – Vigilance Admin – Sri S. Nagender, the then AMC, Circle-1, Kapra, GHMC and (2) others – Departmental Proceedings initiated and Article of Charges issued under Rule 20 of the Telangana Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 – Appointment of Presenting Officer – Orders – Issued.

Read: 1. Proc No. e326274/OP3/AC(A)/GHMC/2024 dt.09.01.2024
2. Written Statement of Defense dt.18.01.2024, 27.01.2024 & 21.03.2024 of the Charged Officers.
3. Note approval of the Commissioner, GHMC dt.07.06.2025

ORDER:

Whereas, an inquiry under Rule 20 of the Telangana Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 is being held against the following officials for issuing double PTINs to the following (4) properties which were already having PTINs:

| Sl. No | Old Door No. | Old PTIN No. | New Door No. | New PTIN No. allotted |
|---|---|---|---|---|
| 1 | 1-6-39/43/2 | 1010132607 | 1-6-43,43-A, 43-B, 43-C&43-D/U-2 | 1010130416 |
| 2 | 1-6-39/43/4 | 1010132605 | 1-6-43,43-A, 43-B, 43-C&43-D/U-4 | 1010130414 |
| 3 | 1-6-39/43/6 | 1010132603 | 1-6-43,43-A, 43-B, 43-C&43-D/U-6 | 1010130413 |
| 4 | 1-6-39/43/8 | 1010132601 | 1-6-43,43-A, 43-B, 43-C&43-D/U-8 | 1010130417 |

1. Sri S. Nagender, the then AMC, Circle-1, Kapra, GHMC
2. Sri P. Krishna, the then Revenue Inspector, Circle-1, Kapra, GHMC
3. Sri T. Manoj Reddy, the then Bill Collector, Circle-1, Kapra, GHMC.

AND WHEREAS, it is considered that a Presenting Officer should be appointed to present the case on behalf of the disciplinary authority in support of the article of charges framed against the above said (3) charged officers vide reference 1st read above.

**కాప్రా, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) (గతంలో) పరిధిలోని కాప్రా సర్కిల్ లో డబుల్ ప్రాపర్టీ ట్యాక్స్ ఐడెంటిఫికేషన్ నంబర్లు (పిటిఐఎన్ లు) జారీ చేసిన వ్యవహారంపై ముగ్గురు అధికారులపై శాఖాపరమైన విచారణ కొనసాగుతుంది. తెలంగాణ సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 20 ప్రకారం ఇప్పటికే పిటిఐఎన్ లు ఉన్న నాలుగు ఆస్తులకు మరో సారి కొత్త పిటిఐఎన్ లు కేటాయించినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులపై ఆర్టికల్స్ ఆఫ్ ఛార్జీలు జారీ చేశారు.

ఇందులో భాగంగా అప్పటి అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎస్. నాగేందర్, కాప్రా సర్కిల్ రెవిన్యూ ఇన్ స్పెక్టర్ పి. కృష్ణ, అప్పటి బిల్ కలెక్టర్ టి. మనోజ్ రెడ్డిలపై శాఖా పరమైన విచారణ కొనసాగుతుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం పాత డోర్ నంబర్లు 1-6-39/43/




2, 1-6-39/43/4, 1-6-39/43/6, 1-6-39/43/8లకు ఇప్పటికే పిటిఐఎన్ లు ఉండగా, అదే ఆస్తులకు 1-6-43, 43-ఎ, 43-బీ, 43-జ ఢ 43-ణ/ఖ-2, ఖ-4, ఖ-6, ఖ-8 పేర్లతో కొత్త పిటిఐఎన్ లు కేటాయించినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు.

ఈ వ్యవహారంపై ప్రోసీడింగ్స్ నెం. ఈ326274/ఓపి3/ఏసీ(ఏ) జిహెచ్ఎంసి2024 తేదీ 09.01.2024 ప్రకారం విచారణ ప్రారంభమైందని, చార్జ్ అధికారుల నుండి వ్రాతపూర్వక వివరణలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమోదంతో శాఖాపరమైన విచారణ కొనసాగుతుందని తెలిపింది.

ఈ కేసులో ఆరోపణలకు మద్దతుగా క్రమశిక్షణా అధికారుల తరపున వాదనలు వినిపించేందుకు ప్రెజెంటింగ్ అధికారిని నియమించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# సమస్యల పరిష్కారం కోసమే పటాన్ బస్తీలో 'బస్తీబ

### - కాంగ్రెస్ నేత నెమలి అనిల్ కుమార్



మల్లాపూర్, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ) :బస్తీబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ మంగళవారం పటాన్ బస్తీలో పర్యటించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఏర్పాటు చేయించిన వీధి లైట్ల పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. వీధి లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయని అని నిర్ధారించుకున్నారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సంతృప్తి తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీ బాట కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రజల కోసం, ప్రజల మధ్య, ప్రజలతో కలిసి పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రహ్మాన్ భాయి, మొయిన్ భాయి, హైదర్ అలీ, బాబా, కైజర్, అబ్దుల్ రషీద్, అన్వర్, అసద్, నరసింహ, ఎం. శంకర్, శివ, కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మక్తాల బాల్‌రాజ్ గౌడ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, కోయలకొండ రాజేష్, సురేష్ గౌడ్, నరసింహ, కాంపెల్లి శివ, అశోక్, సాయి, నవీన్, రావుల వెంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఇంతియాజ్ బేగం, ఇజ్రత్ బానో తదితరులు పాల్గొన్నారు.



# నాచారం హెచ్ఎంటి ప్రజల ఆరోగ్య రక్షణకు ఫాగింగ్ యంత్రం ప్రారంభం

### ఫాగింగ్ యంత్రాన్ని సమకూర్చిన విఎస్. ప్రకాష్ రెడ్డి

### యంత్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఉప్పల్ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, ఫిబ్రవరి 24, (తెలంగాణ దిశ)** : నాచారం, హెచ్ఎంటి ప్రాంతాల్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు కీలక చర్యలు చేపట్టారు. టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్, మేడ్చల్ జిల్లా ఐఎన్ టియుసి అధ్యక్షుడు విఎస్. ప్రకాష్ రెడ్డి స్వయంగా కొనుగోలు చేసి సమకూర్చిన ఆధునిక ఫాగింగ్ యంత్రాన్ని పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాచారంతో పాటు హెచ్ఎంటి ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ఈ ఫాగింగ్ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. కాంగ్రెస్ నేత విఎస్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ యంత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలలో నిరంతరం ఫాగింగ్ నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, హెచ్ఆర్ మోహన్, రామ్ రెడ్డి, అశ్వద్ధామరెడ్డి, ఉప్పల్ భాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్, మహేష్ యాదవ్, నూతలపాటి రాజు, భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి, నెమలి సునీల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, పూర్ణచందర్ రావు, కే. శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్, శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, క్రాంతి కుమార్, సిహెచ్. బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, ఎం.డి మునీరుద్దీన్, ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా, ఎం.డి రషీద్, వెంకటేష్, చందు నాయక్, కిషోర్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్, ఎండి. నజీమ్, సిరాజు, ఉమా, భారతమ్మ, లీల, సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత, సుస్మిత, షైనీ బేగం తదితరులు పాల్గొన్నారు.



# విడదల అటు... రోజా ఎటూ



**తిరుపతి,తెలంగాణ దిశ :** ఏదైనా అధికారంలో ఉన్నప్పుడు ఏది చేసినా చెల్లుబాటు అవుతుంది. అధినేతకు ధిక్కారం ఉండదు. ఎదిరించేవారు అస్సలు ఉండరు. కానీ అది అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే. అధికారం కోల్పోయిన తరువాత విధేయత అనేది పక్కకు వెళ్ళిపోతుంది. రాజకీయం అంటే కేవలం అవసరం అన్నట్టు పరిస్థితి మారిపోతుంది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి విషయంలో అదే జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత ఒక్కోనేత ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి అడుగులు వేసిన నేతలు సైతం జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఆ పరిస్థితిని చూస్తున్న అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం ఆశ్చర్యపోతున్నారు. గత కొద్దిరోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మహిళ నేతలు అసలు తాడేపల్లికి రావడం మానేశారట. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకమైన చర్చ అయితే జరుగుతోందిమాజీ మంత్రి ఆర్కే రోజా గురించి చెప్పనవసరం లేదు. సినిమాల ద్వారా ఆమె అందరికీ సుపరిచితురాలు. రాజకీయాల్లోకి వచ్చాక నిత్యం వార్తల్లో నిలిచేవారు. గట్టిగా ఉంటూనే తెలుగుదేశం పార్టీలో ప్రవేశించారు. కానీ అక్కడ సరిగ్గా రాణించలేకపోయారు.

# శబరిమలకు వెళ్ళే రైళ్ళను జమ్మికుంట స్టేషన్ లో ఆపాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 24, తెలంగాణ దిశ)** :శబరిమలకు వెళ్లే రైళ్లను జమ్మికుంట రైల్వే స్టేషన్ లో స్టాప్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు సమర్పించిన వివిధ పత్రంలో తెలంగాణ శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక కోరింది. మంగళవారం లాల్ దర్వాజా లోని సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయం ప్రాంగణంలో ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా అయ్యప్ప స్వామి భక్తులకు మౌలిక రవాణా సదుపాయాలు ఏర్పాటులో భాగంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట రైల్వే స్టేషన్ మీదుగా శబరిమలకు ప్రతి రోజు, వారానికి ఒక రోజు వెళ్ళే రైళ్ళను జమ్మికుంట స్టేషన్ లో ఆపాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తప్పక స్టాప్ ఏర్పాటుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వాకిటి భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి దుర్గ మహంతి మోహన రావు, కోశాధికారి వి వి ఆర్ ఎ. ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్క రమాదేవి, కార్యవర్గ సభ్యుడు కె. నంద పాల్ పాల్గొన్నారు.

# ఓయాసిస్ జనని యాత్ర వరంగల్

**వరంగల్,తెలంగాణ దిశ :** భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగా హన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వరంగల్ చేరింది. టైర్ ఎ, ఈ, ఎఎఎ ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న వేళ ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సలహాలు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, వీర్య పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది.

శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందిస్తున్నారు. ఫోర్ట్ వరంగల్ తర్వాత ఈ జనని యాత్ర, తెలంగాణ రాష్ట్రంలో భూపాలపల్లి, జమ్మికుంట, మహబూబాబాద్ ప్రాంతాలకు వెళ్లి మరింత మంది ప్రజలకు అవగాహన కల్పించనున్నా రు. డా. దుర్గా జి.రావు, మెడికల్ డైరెక్టర్ ఢ కో-ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల

మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది.

" అని వ్యక్తపరిచారుపుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారు.

కావ్య రావు జలగం, రీజినల్ మెడికల్ హెడ్ ఢ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు!

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు లేని అదనపు ఫ్లోర్ ల నిర్మాణాలు, సెల్లార్ లు, పార్కింగ్ స్థలాల్లో అక్రమ నిర్మాణాల వలన అపార్ట్మెంట్ ల లోని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారని, కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పై లింగం పెల్లి అపార్ట్మెంట్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. లింగం పెల్లి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యన్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వినియోగదా రుల చైతన్య సదస్సు లో వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, కంస్యూమర్స్ కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. లింగం పెల్లి లోని పలు అపార్ట్మెంట్ లతో పాటు, బి.యస్.హబిటెంట్ అపార్ట్మెంట్ లో అనుమతి లేని ఆరవ ఫ్లోర్ వల్ల వాటర్ ట్యాంక్ కు బీటలు ఏర్పడి కూలిపోయే పరిస్థితి, లిఫ్ట్ సరిగా పనిచేయక పోవడం, అక్రమ నిర్మాణాల వల్ల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సంవత్సరాల కొలది పెండింగ్లో ఉంచడం, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేని క్రమంలో త్రాగునీటి చార్జీలు ఎక్కువగా చెల్లించడం జరుగుతున్న దని అపార్ట్మెంట్ వినియోగదారులు నేటి సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. అపార్ట్మెంట్ లో అనుమతి లేని నిర్మాణం పై గత రెండుసంవత్సరాల క్రితం తేది 21-10-2023 నుండి ఇప్పటి వరకుశేర్ లింగంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా కూడా అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదని, వినియోగదారులు సదస్సు లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భ ంగా వినియోగదారుల నుండి ఫిర్యాదులను సేకరించిన మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ, అపార్ట్మెంట్ ల చట్టం 1987, భవన నిర్మాణ నిబంధనలు 2012 ల ప్రకారం అనుమతులు పొందిన విధంగా నిర్మాణాలు జరగాలని, లేనట్లయితే అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు లు అందిన (15) రోజుల్లో అక్రమ నిర్మాణాలను కార్పొరేషన్ అధికారులు కూల్చి వేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే రెండు సంవత్సరాలుగా వినియోగదారుల సమస్యలను పట్టించుకోని కార్పొరేషన్ అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలిపారు.

Volume : 3 Issue No. 220 తెలంగాణ దిశ WEDNESDAY, FEBRUARY,25,2026 బుధవారం, ఫిబ్రవరి,25, 2026



## పిల్లలకు జ్ఞానం ముఖ్యం.. ర్యాంకులు, మార్కులు కాదు..

# బతుకునిచ్చే చదువులెక్కడ..?

భారతదేశంలో సగటున ప్రతి 55 నిముషాలకు ఒక విద్యార్థి ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్నాడు. వీళ్లలో ఎక్కువమంది ఒత్తిడి, ఆందోళన వల్లే చనిపోతున్నారని సైకాలజిస్టులు చెప్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ.. అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ భారతదేశంలో జీవన నైపుణ్యాల గురించి ఒక సర్వే చేశాయి. ఆ సర్వే చూసిన నిపుణులు విద్యార్థులు సూసైడ్ లెటర్ రాసి మరీ ఆత్మహత్యలు చేసుకోవడం. ఆశ్చర్యంగా ఉంది. పదో తరగతి లోపు విద్యార్థులు కూడా ఆత్మహత్యలు చేసుకోవడం గురించి ఆలోచిస్తున్నారు..ఈ పరిస్థితుల నుంచి పిల్లల్ని బయటపడేయాలంటే వాళ్లకు చిన్నప్పటి నుంచే లైఫ్ స్కిల్స్ నేర్పించాలి అంటున్నారు.

బుర్ర బంద్ పెట్టు. బట్టీ బాగా పట్టు. స్కూల్లో చేరిన దగ్గర్నించీ ఇదే ఈక్వేషన్? తో నడుస్తున్నాయి చదువులు. అసలు చదువంటే ఏంటి? చదువుతో పాటు బుర్ర పెరగాలి. అంతేగానీ మార్కుల కోసమో, ర్యాంకుల కోసమో కాదు కదా! ఈ విషయం తెలియదా అంటే... అందరికీ తెలుసు... కానీ చదువనే రేస్?లో మేం ముందున్నామంటే ... మేమున్నామనే పోటీలో పిల్లల్ని దేనికి దూరం చేస్తున్నారో అర్థం చేసుకోవడం లేదు. కావాల్సింది బతుకునిచ్చే చదువులే కానీ బట్టీ పట్టే చదువులు కాదు.

17 ఏళ్ల సచిన్ ఆత్మహత్యకు ప్రయత్నించి అదృష్టవశాత్తు బయటపడ్డాడు. ఈ పని ఎందుకు చేశావని అడిగితే... 'మార్కులు తక్కువ వస్తే కాలేజీలో చిన్న చూపు చూస్తున్నారు. దాంతో నేనెందుకూ పనికిరానా... అదే ఫీలింగ్ కలిగిందని చెప్పాడు.

ఇది ఈ అబ్బాయి ఒక్కడే సమస్యే కాదు. ఎక్కువమంది పిల్లలు ఇంచుమించు ఇలాంటి సమస్యలతోనే ఇబ్బందిపడుతున్నారు. వాళ్లకు ఏదో చేయాలని ఉంటుంది. కానీ తల్లితండ్రులు ర్యాంకుల వేట, కాలేజీల ఒత్తిళ్ల మధ్య నలిగిపో తున్నారు.

ముక్కున పట్టి చదివేస్తే పోతుందని నాలుగు పాఠాలు బట్టిపెట్టి పరీక్షలు రాస్తున్నారే తప్ప సబ్జెక్టును అర్థంచేసుకునే ప్రయత్నం చేయడంలేదు. అలా చదవడం వల్ల జీవితంలో ఏ చిన్న సమస్య వచ్చినా తట్టుకునే మానసిక స్థైర్యం ఉండకుండా పోతోంది.

రోజుకు ఎన్ని గంటలు చదువుతున్నారు? చదివేదంతా వాళ్ల మెదడులోకి ఎక్కుతుందా? లేదా? పాఠాన్ని అర్థం చేసుకుని చదువుతున్నారా... ఇలాంటి వాటితో సంబందం లేదు. మొదటి ర్యాంకు వచ్చిందా లేదా అంతే. కాలేజీలు రోజులో ఎన్ని గంటలు చదవాలి? ఏ టైంలో ని సబ్జెక్టు చదవాలి? టార్గెట్ లు ఇచ్చి విద్యార్థుల పై ఒత్తిడి పెంచుతున్నాయి. ఇలాంటి అత్యాధునిక విద్యావిధానాన్ని ప్రశ్నించే కథే.. మహాభార తం... అరణ్యపర్వంణలోని అష్టావక్రుని చరిత్ర. జ్ఞానవంతులు కావడానికి వయసుతో సంబంధం లేదని కూడా ఈ కథ తెలియజేస్తుంది.

మహాభారతంలో పాండవులు అరణ్యవాసం చేస్తూ ఆయా స్థలాలగొప్ప తనం, చరిత్రలగురించి తెలుసుకుంటూ ఉంటారు. రోమశుడనే ముని పండ్లతో నిండిన తోటను చూపించి ఇవి శ్వేతకేతు ఆశ్రమమని.. అష్టావక్రుడు, శ్వేతకేతులు ఇద్దరూ మేనల్లుడు..మేనమా మలని అంటా డు.ధర్మరాజు అష్టావక్రునిగురించి చెప్పమని అడుగుతా డు. అందుకు రోమశుడు అష్టావక్రుని కథను వివరంగా చెప్పాడు.


**అతిగా చదవడం అనర్థమే!:** ఏకపాదుడు గొప్ప విద్యాంసుడు. సుజాత అనే యువతిని వివాహం చేసుకుంటాడు. ఆమె గర్భవతి అవుతుంది. ఏకపాదుడు తన ఆశ్రమంలో శిష్యులచేత ఎప్పుడూ వేదాలు చదివిస్తూ, వాళ్లకు విశ్రాంతి ఇచ్చేవాడు కాదు. సుజాత గర్భంలో ఉన్న శిశువు తండ్రి చేస్తున్న వేదాధ్యయన పద్ధతి సరైనది కాదని గ్రహిస్తాడు. తీరిక లేకుండా శిష్యుల చేత చదివించడం వల్ల కలిగే నష్టాల గురించి తండ్రికి చెప్తాడు. “వాళ్లచేత పగలనక, రాత్రనక ఎడతెరిపి లేకుండా చదివించడం చేత మందబుద్ధులుగా తయారవుతారు. నిద్రలేక పోవడం వల్ల వేదపాఠాలను తప్పుగా చదువుతున్నారు. ఈ విధంగా చదివించడం ఎందుకు?” అని ప్రశ్నిస్తాడు. అందుకు ఏకపాదుడు భార్య గర్భంలో ఉన్న కొడుకు పై కోపంతో “నీవు విద్యావిధానాన్ని వక్రంగా విమర్శించావు. కాబట్టి అష్టావక్రుడివై పుడతావని శపిస్తాడు. తండ్రి శాపం వల్ల కొడుకు ఎనిమిది వంకర్లతో పుడతాడు. అయితే అప్పటికి ఏకపాదుడు జనక మహారాజు సభకు వెళ్లి, అక్కడ వరుణుడి కొడుకైన నందితో వాదించి ఓడిపోతాడు. సగం నీటిలో మునిగి శక్త అనుభవిస్తూ ఉంటాడు.

**చదువంటే...ఇలా!:** బట్టి చదువుల వల్ల పూర్తి అవగాహన రాదు. కేవలం చదివే విషయం మాత్రమే నోటికి వస్తుంది. అంశాన్ని అర్థం చేసుకుని చదవడం పట్ల మాత్రమే సంపూర్ణ జ్ఞానం వస్తుంది. అష్టావక్రుడు అలా చదవడం వల్లే గొప్ప జ్ఞానవంతుడయ్యాడు. తండ్రి కంటే ఎక్కువ తెలివితేటలు వచ్చాయి. తండ్రిపై గెలిచిన వాళ్లను సైతం ఓడించాడు. లోతైన అధ్యయనం, అవగాహన లేకుండా పైపై చదువులు దండగని అష్టాదక్షుని చరిత్ర తెలియజేస్తుంది. అలాగే చదువుకు, జ్ఞానానికి వయసుతో సంబంధం లేదు చిన్నవాళ్లైనా కొందరికి అపారమైన ప్రతిభ ఉంటుంది. అలాంటి వాళ్లను గౌరవించాలి మరికొందరికి వయసు పెరిగినా వ్యక్తిత్వం పెరగదు. విలువలతో జీవించరు. చెప్పే మాటలను చదివిన విషయాలను జీవితానికి అన్వయించుకోరు. అలాంటప్పుడు ఎంత జ్ఞానం ఉన్న దండగే. గర్వం పనికిరాదు. అది చదువును, వ్యక్తిత్వాన్ని కుందింపజేస్తుంది. మనిషికి వయసుకన్నా ప్రతిభ ముఖ్యం.. వయసులో చిన్నవాళ్లకు జ్ఞానం, మంచి ప్రవర్తన ఉంటే వాళ్లను తప్పక గౌరవించాలి. గొప్పవాళ్లుగా గుర్తించాలి.

**వయసు... ప్రతిభ:** ష్టావక్రుడు మేనమామ శ్వేతకేతుతో కలిసి ఉద్దాలకుడనే ముని దగ్గర విద్యాబుద్ధులు నేర్చుకుంటాడు. తన తండ్రి జనకమహారాజు దగ్గర బందీగా ఉన్నాడని తెలుసుకుని, విడిపించడానికి శ్వేతకేతుతో కలిసి వెళ్తాడు.. వయసులో చిన్నవాడివి, ఆశ్రమంలో యాగం జరుగుతోంది. వయసులో పెద్దవాళ్లకు, అనుభవంతో యజ్ఞం చేయించగల వాళ్లకి మాత్రమే అనుమతి. మీకు లేదని అక్కడి వాళ్లు ఆష్టావక్రుడు, శ్వేతకేతులను ఆపుతారు. అందుకు అష్టావక్రుడు చాలా సంవత్సరాలు ఓర్పుతో బతకడం, వెంట్రుకలు తెల్లబడటం ముసలితనానికి గుర్తులా..? జ్ఞానం ఉన్న బాలుడైనా ఈ భూమి మీద వృద్ధుడే.!.

చదువుకోవటం, ఆచదువునునిత్యజీవితంలో ప్రతిఫలించేటట్లు సడుచుకోవటం వల్లే జ్ఞానం వస్తుంది. అలా నడుచుకునే వాళ్లు వయసులో చిన్నవాళ్లైనా.. ప్రజలందరి చేతా మన్నించదగిన వాళ్లుకాబట్టి మమ్మల్ని చిన్నవాళ్లని అవమానించవద్దు. జనకమహా రాజు సభలో గర్వంతో విర్రవీగేవాళ్లను ఓడించడానికి వచ్చామని చెప్తాడు. లోపలికి వెళ్లి సభ జనకమహారాజు అడిగిన చిక్కు ప్రశ్నల న్నింటికి అష్టావక్రుడు సమాధానాలు చెప్తాడు. వరుణుడి కొడుకైన పందితో అనేక విషయాల గురించి వాదించి, చర్చించి గెలుస్తాడు. చివరకు అతడి దగ్గర ఓడిపోయిన వారందరితోపాటు, తండ్రిని కూడా విడిపిస్తాడు. జనకమహారాజు చేత సన్మానం పొందుతాడు.

# ఎదురొడ్డి నిలబడేలా..



పిల్లలు-యువతలో ఆత్మహత్యలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగిస్తున్నది. 2023లో 13,892 మంది విద్యార్థులు సూసైడ్ చేసుకున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక చెబుతున్నది. అంతేకాదు.. దేశంలోని టీనేజర్లలో 22 శాతం మంది క్లినికల్ డిప్రెషన్‌తో బాధపడుతున్నారని లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్‌ఈస్ట్ ఆసియా జర్నల్ - 2024 అధ్యయనం తేల్చింది. ఈ క్రమంలో పిల్లల్ని మానసికంగా దృఢంగా తయారుచేయాల్సిన అవసరం ఉన్నది. నేటితరం పిల్లలు మునుపటికంటే ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. చదువులో పోటీ, సోషల్ మీడియా ప్రభావం, కుటుంబ అంచనాలు.. ఇవన్నీ వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటన్నిటినీ సమర్థంగా ఎదుర్కోవాలంటే.. పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఇందుకోసం.. బాల్యం నుంచే వారిని మానసికంగా దృఢంగా తయారుచేయాలి. అందుకు ఈ సలహాలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ముందుగా పిల్లల భావోద్వేగాలను తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలి. వారు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి అవకాశం ఇవ్వాలి. కోపం, విచారం లాంటివి ఎదురైనప్పుడు ఎలా ప్రవర్తించాలో నేర్పించాలి. భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేలా చూడాలి. అలాగే, పరిస్థితులకు అనుకూలంగా ఎలా వ్యవహరించాలో.. వాస్తవికంగా ఎలా ఆలోచించాలో అవగాహన కల్పించాలి. అప్పుడే వారిలో సానుకూల దృక్పథం అలవడుతుంది. పిల్లలకు బాల్యం నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు నేర్పించాలి. పోషకాహారం తీసుకోవడంతోపాటు ఆరోగ్యానికి హాని కలిగించే ఆహారాన్ని దూరం పెట్టేలా వారిని ప్రోత్సహించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం వంటివి కూడా పిల్లల మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతాయి. ఇక వ్యాయామం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. చిన్నచిన్న సమస్యలు వారినే పరిష్కరించుకోవాలని చెప్పాలి. సమస్యలు ఎదురైనప్పుడు సమర్థంగా ఎదుర్కొనే ధైర్యం ఇవ్వాలి. అప్పుడే వారు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా స్వీకరిస్తారు. ఆత్మవిశ్వాసంతో ఉండగలుగుతారు. తల్లిదండ్రులను గమనించడం ద్వారానే పిల్లలు ఎక్కువగా నేర్చుకుంటారు. వివిధ పరిస్థితులలో ఎలా ప్రవర్తించాలో మిమ్మల్ని చూసే అనుకరిస్తారు. మీ అలవాట్లను, మీ లక్షణాలను గ్రహించే.. వాటికి అనుగుణంగా ప్రవర్తిస్తుంటారు. కాబట్టి, మీ చర్యలు, పరిస్థితులు- సంఘటనలకు మీరు స్పందించే తీరును ఒకసారి బేరీజు వేసుకోండి. మీ అలవాట్లలో ఏవైనా లోపాలు ఉంటే.. వెంటనే సరిదిద్దుకోండి. మీరే మీ పిల్లలకు రోల్ మోడల్‌గా మారండి. క్రమశిక్షణ అంటే.. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే, వారిని దండించడం కాదు. ఆ తప్పును పునరావృతం చేయకుండా చేయడం. కాబట్టి, స్వీయ-క్రమశిక్షణ, నియంత్రణ, సమస్యల పరిష్కార నైపుణ్యాలపై సందర్భానుసారం అవగాహన కల్పించాలి. మెదడు అభివృద్ధికి, ఆరోగ్యానికి సాయపడే ఆహారాన్ని అందించాలి. పాఠ్యపుస్తలతోపాటు కథల పుస్తకాలు చదవడం అలవాటు చేయించాలి. దీనివల్ల భాషా నైపుణ్యాలతోపాటు వారిలో కమ్యూనికేషన్ కూడా మెరుగుపడుతుంది. వారి మెదడు అభివృద్ధికి తోడ్పడుతుంది.

## ఆరోగ్యానికి చేప నూనె

వంటల్లో ఉపయోగించే రకరకాల నూనెలు.. ఆరోగ్యానికి మంచి కన్నా చెడే ఎక్కువ కలిగిస్తాయి. అనేక పరిశోధనలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయి. అందుకే, ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు నూనెలను అల్లంత దూరం పెడతారు. వాటిని అనుమానాస్పద దృష్టితోనే చూస్తారు. అయితే, శరీరానికి మేలుచేసే నూనెలు కూడా కొన్ని ఉన్నాయి. గుండె ఆరోగ్యం మొదలుకొని,


పోషకాహారం వరకు.. మీ శారీరక, మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అందులో ముఖ్యమైనది.. చేప నూనె. దీని ప్రయోజనాలు అనేకం.

నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.. చేప నూనెలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికశాతం లభిస్తాయి. ముఖ్యంగా, సాల్మన్, మాకేరెల్, ట్యూనా, హెర్రింగ్, సార్డిన్ వంటి చేపలలో ఈ ఒమేగా-3 ఎక్కువగా ఉంటుంది. ఇది, మన ఆరోగ్యానికి ఎన్నోరకాలుగా ఉపయోగపడుతుంది. మూత్రపిండాల వైఫల్యంతో డయాలసిస్ తీసుకుంటున్నవారిలో హృదయ సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటివారు చేప నూనె సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా.. గుండె జబ్బుల ప్రమాదం 43 శాతం తగ్గినట్లు న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. గుండెపోటు, స్ట్రోక్, వాస్క్యులర్ సమస్యలను తగ్గించే సుగుణాలు.. ఫిష్ ఆయిల్‌లో ఉన్నట్లు తేల్చింది. ఇక చేప నూనె సప్లిమెంట్లు తీసుకోవడం ద్వారా..

మధుమేహం నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంలో ఇవి సాయపడతాయి. చేప నూనెలోని ఔషధ గుణాలు.. మెదడు అభివృద్ధి, పనితీరును మెరుగుపరుస్తాయి. బాధ, అసంతృప్తి,

భయం, అసహనం, ఉద్రిక్తత లాంటి మానసిక లక్షణాలను తగ్గిస్తాయి. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ.. కీళ్లు, ఎముకలు బలహీనపడతాయి. నొప్పికి గురవుతాయి. ఇలాంటి సందర్భంలో ఆరోగ్యకరమైన చేప నూనెలను తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ నొప్పులు, సమస్యలను ఫిష్ ఆయిల్ సప్లిమెంటేషన్ తగ్గిస్తుందని చెబుతున్నారు.

# పదును తగ్గితే.. పెదవికి చేటు



పదాలు పలికే పెదాలు గులాబీరేకుల్లా మెరిసిపోతే అతివ అందం రెట్టింపు అవుతుంది. మోవిపై చిరునవ్వులు ఎప్పుడూ నిలవాలంటే అధరాలను ఆక్రమించే పిగ్మెంటేషన్‌ను ఆమడ దూరం ఉంచాల్సిందే. పలువలువ పదును తగ్గించి, కళావిహీనంగా మార్చే పిగ్మెంటేషన్‌ను ఛేదించినప్పుడే అవి ఆరోగ్యంగా ఉంటాయి. లిప్‌స్టిక్స్‌తో రంగులద్ది హంగులు చేరుస్తామంటే పెదవికి చేటు తప్పదు. ఇన్‌ఫెక్షన్లు పలకరించే ప్రమాదం ఉంటుంది. అలా కావొద్దంటే.. మధువులొలకబోసే పెదాల ఆరోగ్యం కోసం ఈ సలహాలు పాటించండి. విటమిన్ బి12, విటమిన్ డి లోపాల కారణంగానే పెదాలపై పిగ్మెంటేషన్ పెరుగుతుంది. ఇక విటమిన్ డి లోపం మొత్తం చర్మ రంగుని ఎఫెక్ట్ చేస్తుంది. బి12 తగ్గినప్పుడు మెలనిన్ సైతం పెరిగే ప్రమాదం ఉంది. దీంతో పెదాలను రెగ్యులర్‌గా నాలుకతో తడుపుకోవడం చేయాల్సి వస్తుంది. ఇలా చేయడం వల్ల అధరాలపై ఉన్న చర్మం పొర సహజత్వం విచ్ఛిన్నమవుతుంది. ఫలితంగా పెదాలు పొడిబారుతుంటాయి.

తడి తగ్గిందని తరచూ నాలుకతో తడమడం వల్ల.. సమస్య పెరుగుతుందే కానీ, తగ్గదు. దీన్నే లిప్ లిక్కర్స్ డెర్మటైటిస్ అంటారు. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే.. కెమికల్స్ లేని లిప్‌బామ్ పెదాలకు అప్లయ్ చేస్తూ ఉండాలి. నీరు సమృద్ధిగా తీసుకోవాలి. శరీరం హైడ్రేటెడ్‌గా ఉన్నప్పుడే పెదాలూ ఆరోగ్యంగా ఉంటాయి. అప్పుడు పెదాలు పగలవు, వాటిని నాలుకతో తడమాల్సిన పనీ రాదు. విటమిన్ బి12 సమృద్ధిగా ఉండే పదార్థాలకు మీ డైట్‌లో చోటివ్వండి. విటమిన్ డి కోసం ఉదయం ఎండలో కాసేపు గడపండి. ఇక నాణ్యమైన లిప్‌స్టిక్స్ మాత్రమే వాడాలి. సమస్య తీవ్రంగా ఉందనిపిస్తే సంబంధిత వైద్యుణ్ని సంప్రదించండి.


# కరివేపాకును కాపాడుకుందాం



వాతావరణ మార్పులు మొకలకు సవాల్‌గా మారుతాయి. చలికాలంలోనైతే తగినంత సూర్యరశ్మి అందకపోవడంతో మొకలు త్వరగా వాడిపోతాయి. ఇలా వాడిపోయే మొక్కల్లో కరివేపాకు ఒకటి. ఇది చలికాలంలోఎన్నో సమస్యలను ఎదుర్కొంటుంది.ప్రతి ఇంట్లో ఉండే కరివేపాకు మొకను ఎలా రక్షించుకోవాలో తెలుసుకుందాం..

సూర్యరశ్మి లేకపోవడం వల్ల కరివేపాకు మొకలో ఎదుగుదల లోపిస్తుంది. నిరంతరం నీడలో ఉండటం మూలంగా దాని ఆకులు బలహీనంగా, పసుపు రంగులోకి మారి రాలిపోతుంటాయి. మొక్కలపై తక్కువ సూర్యరశ్మి వస్తున్నట్లయితే వెంటనే అలర్ట్ అవ్వండి. రోజులో కనీసం 5-6 గంటలు.. వాటికి సూర్యరశ్మి లభించేలా చూడండి. అప్పుడే మొక్కలో కొత్త ఎనర్జీ పుట్టుకొస్తుంది. ఇక నీరు పెట్టే విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలి. నీరు పెట్టేముందు మట్టిని తనిఖీ చేసి.. నేల పొడిగా ఉన్నప్పుడే నీళ్లు పెట్టండి. నీరు ఎక్కువగా పెడితే.. మొక బలహీనపడి కుంగిపోతుంది. పోషకాలు ఎకువగా ఉంటే.. కరివేపాకు మొక్కలు బాగా పెరుగుతాయి. ఆవు పేడ (ఎండినది) లేదా వర్మీ కంపోస్ట్‌ను కలిపిన మట్టిని వాడటం వల్ల.. మొక్కలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయి. ఇక రసాయన మందులకు దూరంగా ఉండేలా..ఇంట్లోనే సేంద్రియఎరువులు తయారుచేసుకోవచ్చు. ఇందుకోసం.. బియ్యాన్ని తేలికగా రుబ్బి నీటిలో నానబెట్టాలి. ఆ నీటిని వడకట్టి బియ్యాన్ని ఒక కంటైనర్‌లో నిల్వ చేసుకోవాలి. దీన్ని కరివేపాకు మొకలకు ఎరువుగా వాడొచ్చు. పులియబెట్టిన మజ్జిగ, ఎండబెట్టిన వేపాకు కూడా కరివేపాకు మొక్క ఎదుగుదలలో ఉపకరిస్తాయి.

# మత్తు.. బంధాలను చంపేస్తోన్న ముప్పు..



అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలు ప్రయోజకులైతే ఆ తల్లిదండ్రులకి ఎంత సంతోషం! చదువులో చురుకుగా ఉన్న పిల్లలని చూసి మురిసిపోని అమ్మానాన్న ఎవరైనా ఉంటారా! విద్యార్థులు ఉన్నత స్థానాలకి ఎగబాకితే ఆ ఉపాధ్యాయులకి ఎంత గర్వకారణం! కానీ ఇప్పుడు చాలా కుటుంబాల్లో ఆ సంతోషం ఆవిరైపోతోంది. తరగతి గదుల్లో విద్యార్థుల ప్రతిభ మసకబారుతోంది. వ్యసనానికి బానిసైన కొడుకు వికృత చేష్టలు చూసి ఓ అమ్మ భయపడుతోంది. జేబులో పెట్టిన డబ్బులు మాయం చేస్తున్నది కొడుకని తెలిసి ఆ తండ్రి గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు. అన్నని చూసి చెల్లి, తమ్ముడిని చూసి అక్క రాత్రుళ్లు ఒంటరిగా నిద్రపోలేకపోతున్నారు. భార్యభర్తలు జీవితంలో కలలు కన్న అందమైన ప్రపంచం ఉన్నట్లుండి అదృశ్యమవుతోంది. బంధాలను ఇంతలా బీటలు వారిస్తున్న ఈ మత్తు.. మనిషిని కాదు, అతని గుణాన్ని నిట్టనిలువునా చంపేస్తోంది. మనిషితో ఉన్న ప్రతి సంబంధాన్ని నాశనం చేస్తోంది. గంజాయి రూపంలో వికటాట్టహాసం చేస్తున్న ఈ వ్యసనానికి బలౌతున్న కుటుంబాలు ఎన్నో.. ఒక కుటుంబం కరిగిపోయింది: మనోజ్ (పేరు మార్చాం) చదువులో చురుకైన విద్యార్థి. చెల్లి అంటే ఎంతో ప్రేమ. ఎప్పుడూ అమ్మతో పాటే ఉండేవాడు. కానీ కొన్ని రోజుల నుండి మనోజ్ ప్రవర్తన మారిపోయింది. 'ఒకసారి రుచి చూస్తే ఏమవుతుంది' అనుకుని సరదాగా మొదలుపెట్టిన గంజాయి వ్యసనం ఆ కుటుంబంలో పెద్ద కల్లోలం తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఆ కుటుంబంలో మునుపటి నవ్వులు లేవు. ఆటలు, సంతోషాలు లేవు. అంతా మౌనం.. మనోజ్ ఎవరితో మాట్లాడం లేదు. మౌనంగా తన గదిలో ఒంటరిగా గడుపుతున్నాడు. కొడుకులో వచ్చిన విపరీత ప్రవర్తన ఆ తల్లిదండ్రులకి కంటి నిండా నిద్రని దూరం చేసింది. బిడ్డ భవిష్యత్తు ఏమవుతోందని ఆ అమ్మానాన్న ఏడ్వని రోజు లేదు.

పెద్ద కల.. ఛిద్రమైన జీవితం: అవినాష్.. (పేరు మార్చాం) విశాఖపట్నం వాసి. ఉన్నతస్థాయి ప్రభుత్వ అధికారుల గారాల కొడుకు. ప్రముఖ టెక్నాలజీ కాలేజీలో అడ్మిషన్ కోసం విశ్వప్రయత్నం చేశాడు. అయితే ఎలా? ఎప్పుడు? మొదలైందో తెలియదు కానీ అతను డ్రగ్స్‌కి అలవాటు పడ్డాడు. ఈ వ్యసనం అవినాష్ లక్ష్యాన్ని నీరుగార్చింది. చదువులో ఏకాగ్రత తగ్గింది. దీంతో అమ్మానాన్న తమ పలుకుబడితో మేనేజ్‌మెంట్ కోటాలో సీటు సంపాదించారు. అయినా, వ్యసనం అవినాష్ చదువుని అర్ధాంతరంగా ముగించింది.

ఉద్యోగం ఉన్నా కుటుంబం దూరం: తిరుపతికి చెందిన రాజేష్ (అసలు పేరు కాదు) విద్యార్థిగా ఉన్నప్పుడు వ్యసనపరుడు కాదు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నప్పుడు డ్రగ్స్‌కి అలవాటుపడ్డాడు. కోవిడ్ టైంలో ఇంటి వద్ద నుండే పనిచేసే వీలున్నా రాజేష్ ఇంటికి రావడానికి ఇష్టపడలేదు. అక్కడే 'రూమ్‌లో ఉండి పనిచేస్తా' అన్నాడు. అమ్మానాన్నకి ఏదో అనుమానం వచ్చింది. ఒకరోజు ఉన్నట్లుండి రాజేష్ ఉంటున్న ఫ్లాట్‌కి వెళ్లారు. అక్కడ రాజేష్, అతని స్నేహితులతో కలిసి డ్రగ్స్ సేవించి మత్తులో జోగుతున్నాడు. ఈ దృశ్యం అమ్మానాన్నకి తీరని వేదన మిగిల్చింది.

తాడేపల్లి విషాదాలు..: గుంటూరు జిల్లా తాడేపల్లిలో అమ్మానాన్న, ఇద్దరు కొడుకులతో ఓ అందమైన కుటుంబం నివసిస్తోంది. కాలేజీకి వెళుతున్న పెద్ద కొడుక్కి గంజాయి అలవాటైంది. పిల్లాడిలో వస్తున్న విపరీత ప్రవర్తనకి కలత చెందిన తండ్రి అనారోగ్యానికి గురై మరణించాడు. అతడు కన్నుమూసిన కొన్ని నెలలకే కొడుకుని మార్చలేక తల్లి కూడా ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడం, అన్న మత్తు పదార్థాలకి బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవడంతో స్కూల్లో చదువుతున్న తమ్ముడు, నానమ్మ ఇంట్లో తలదాచుకున్నాడు. వ్యసనం ఆ కుటుంబం మొత్తాన్ని చిన్నాభిన్నం చేసింది.

తాడేపల్లిలోనే మరో రెండు కుటుంబాల్లో సమాజం సిగ్గుపడే సంఘటనలు జరిగాయి. తీరిక లేని పనితో ఉద్యోగాలు చేసుకుంటున్న తల్లిదండ్రులున్న ఆ కుటుంబాల్లో పిల్లలకి ఎప్పుడు? ఎలా అలవాటైందో తెలియదు డ్రగ్స్‌కి బానిసలయ్యారు. మత్తులో ఉన్న ఆ పిల్లలు వావి వరసలు మరిచిపోయి ప్రవర్తించారు. తోబుట్టువులు గర్భవతులయ్యేదాకా ఆ విపరీతం వెళ్లింది.

దొంగతనాలతో మొదలు: వ్యసనం మొదట ఆ వ్యక్తిని, తరువాత అతని కుటుంబాన్ని, చివరికి సమాజాన్ని నాశనం చేస్తోంది. పై సంఘటనలు కేవలం ఆయా కుటుంబాల్లో జరిగిన కొన్ని ఘటనలు. బయటికి రానివి కోకొల్లలు.

డ్రగ్స్ కోసం నాన్న జేబులో డబ్బులు దొంగిలించడంతో మొదలయ్యే నేరం తరువాతి రోజుల్లో బైకులు, స్నేహితుల సెల్‌ఫోన్లు, అమ్మ నగలు, చెల్లి వస్తువులు మాయం చేసేంతవరకు వెళుతోంది. కొన్నిసార్లు దొంగతనాలు, దోపిడీల నుండి హత్యలు, అత్యాచారాలు చేసే తీవ్రరూపం దాల్చుతోంది. మత్తులో ఉండి తల్లిదండ్రులపై దాడి చేయడం, బంధువులతో, తోబుట్టువులతో అనుచితంగా ప్రవర్తించడం సాధారణంగా పరిగణించే స్థితికి సమాజం వచ్చేసింది. వ్యసనపరులైన విద్యార్థులతో టీచర్లు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కళ్ల ముందే ముక్కుపచ్చలారని పిల్లలు నాశనమైపోతుంటే ఆ ఉపాధ్యాయులు పడే బాధ వర్ణనాతీతం. గణాంకాలేం చెబుతున్నాయి?: విజయవాడ, కృష్ణలంక, తాడేపల్లి పరిసర ప్రాంతాల్లో ఈ మధ్య నమోదవుతున్న నేరాల్లో నిందితులు చాలావరకూ మాదకద్రవ్యాలు వినియోగించేవారే అని పోలీసు రికార్డులు చెబుతున్నాయి. వ్యసనం బారిన పడిన వారు ఎదుటివారికి హాని చేయడమే కాదు, తమని తాము హింసించుకోవడానికీ వెనుకాడడం లేదు. ఈమధ్యకాలంలో వరుసగా జరిగిన ఆత్మహత్యల కేసుల్లో డ్రగ్స్ వినియోగించే వారివే అధికంగా ఉన్నాయని రికార్డుల్లో ఉంది. దేశంలో పట్టుబడుతున్న డ్రగ్స్ నిల్వల్లో అత్యధిక భాగం మన రాష్ట్రంలోనే నమోదవుతున్నాయి. అక్రమ రవాణానే కాదు వినియోగంలో కూడా ఆంధ్రప్రదేశ్ ముందుంది. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి నగరాల పరిసర ప్రాంతాల్లో నమోదయ్యే నేరాల్లో డ్రగ్స్ కేసులే ఎక్కువ. సులభంగా డబ్బులు సంపాదించవచ్చని యువత ఎక్కువగా దీనికి ఆకర్షితులవుతున్నారు. మొదట విక్రయం, నెమ్మదిగా వినియోగం చేస్తున్నారు. ఫలితంగా నేరాలు పెరుగుతున్నాయి. డ్రగ్స్ ఒకరి జీవితాన్నే కాదు, అతని కుటుంబాన్ని, వారి ఆశలని నేలమట్టం చేస్తోంది. కూలిపోతున్న ఇంట్లో అమ్మానాన్న కన్నీళ్లు కారుస్తున్నారు. భయం గుప్పెట్లో తోబుట్టువులు కాలం వెల్లదీస్తున్నారు. భవిష్యత్తు తుడిచిపెట్టుకుపోతోంది. వ్యసనం తలుపుతట్టిన ఇంట్లో నవ్వులు మాయం అవుతున్నాయి. బంధాలు విరిగిపోతున్నాయి. ఇది మత్తు కాదు.. భవిష్యత్తు కలలని నాశనం చేస్తోన్న ఘోర ముప్పు.

## ప్రవంతి తప్పటడుగులు...

నెల్లూరు, : పార్టీలు మారే రాజకీయ నేతలకు విలువ ఉండదు. అందులో ముఖ్యంగా ఒక స్థాయి నేతలకు పార్టీ మారితే అస్సలు పట్టించుకోరు. నెల్లూరు మేయర్ పొట్లూరి ప్రవంతి కూడా ఇదే కోవలోకి వస్తారు. నెల్లూరు కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో అన్ని డివిజన్లను వైసీపీ నాడు గెలుచుకుంది. సామాజికవర్గం కోణంలో పొట్లూరి ప్రవంతిని నాడు జగన్ మేయర్ గా ఎంపిక చేశారు. నాడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులుగా ఉండే మేయర్ ప్రవంతి, ఆమె భర్తకు ఆ పదవి లభించింది. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వారిద్దరూ కోటంరెడ్డి వెంట టీడీపీకి అనుకూలంగా మారారు. టీడీపీలో చేరారు. కానీ తర్వాత మొన్నటి శాసనసభ ఎన్నికల్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వ్యతిరేకంగా ఆదాల ప్రభాకర్ రెడ్డికి అనుకూలంగా ప్రచారం చేశారు. కానీ బ్యాడ్ లక్.. వైసీపీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందని భావిస్తే కూటమి ప్రభుత్వం కొలువు దీరింది. అయితే తాను గిరిజన మహిళ కావడంతో తన పదవికి ఎసరు ఉండదని నమ్మినట్లుంది. వైసీపీ అధికారం కోల్పోయిన వెంటనే తిరిగి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అంటే.. టీడీపీ చెంతకు చేరడానికి మొగ్గు చూపారు. కానీ కోటంరెడ్డి దగ్గరకు చేరనివ్వలేదు. దీంతో మేయర్ కొంత న్యూట్రల్ గానే ఉన్నారు. ఇప్పుడు మేయర్ రాజీనామా చేయాల్సి వచ్చిందంటే కారణం.. ఇటు టీడీపీ నేత కోటంరెడ్డి వద్ద నమ్మకాన్ని కోల్పోవడం... అటు వైసీపీ కార్పొరేటర్ల నుంచి కూడా సరైన మద్దతు లభించకపోవడమేనన్నది తెలుసుకోవాలి. ఎందుకంటే ప్రవంతి వైసీపీలోనూ మళ్లీ చేరలేకపోయారు. ఇలా రెంటికి చెడ్డ రేవడిలా మారిపోయినట్లు కనిపిస్తుంది. తాజాగా మేయర్ పదవికి పొట్లూరి ప్రవంతి రాజీనామా చేశారు. ఆ రాజీనామాను వెంటనే కలెక్టర్ ఆమోదించారు. ఈ నెల 18వ తేదీన అవిశ్వాసం చివరకు మేయర్ ఎన్నికకు దారితీసేలా ఉంది. తాత్కాలిక మేయర్ గా రూప్ కుమార్ యాదవ్ ను కలెక్టర్ నియమించారు. ఇప్పుడు కోటంరెడ్డి శ్రీధర్ పై ఎన్ని ఆరోపణలు చేసినా అవి చెల్లుబాటు కావు.

## ప్రతికూలతను..అనుకూలంగా మార్చుకొని

శ్రీకాకుళం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుయువ రాజకీయ నాయకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీఇద్దరి విశ్వాసాన్ని పొందిన నేతగా ఆయనకు పేరుంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉండటంతో పాటు పార్లమెంటులో ఏ అంశంపైనైనా ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడగల నైపుణ్యం ఆయనకు ఉంది. ఈ లక్షణాలే ఆయనకు నలభై ఏళ్ల వయసు కూడా రాకముందే కేంద్రంలోని కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించే స్థాయికి తీసుకెళ్లాయి. అలా ఆయనకు పౌర విమానయాన శాఖ బాధ్యతలు లభించాయిఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన యువ నేతకు కేబినెట్ హోదా రావడంతో, ఇంత పెద్ద బాధ్యతను ఆయన సమర్థంగా నిర్వర్తించగలరా అన్న సందేహాలు మొదట్లో కొందరిలో కనిపించాయి. కానీ నెమ్మదిగా తన పనితీరుతో ఆ అనుమానాలను తగ్గిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ నెలలో ఆయనకు పెద్ద సవాల్ ఎదురైంది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సమీపంలో ఎయిర్ ఇండియా ( విమానం ప్రమాదానికి గురై సుమారు 250 మంది ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో సంస్థ నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి.

# కొత్త దుస్తులు.. కొత్త సమస్యలు



కొత్త దుస్తులతోపాటే కొత్త సమస్యలూ వస్తాయి. చాలామంది ఫిటింగ్‌కు తగ్గట్టుగానే దుస్తులను ఎంచుకుంటారు. కొలతల ప్రకారమే టైలర్ దగ్గర కుట్టించుకుంటారు. కానీ, మొదటి ఉతుకు తర్వాత దుస్తులు కాస్త చిన్నవిగా మారిపోయినట్లు గుర్తిస్తారు. ఈ సమస్య ఎప్పటి నుంచో ఉన్నది. తాజాగా, కొత్త బట్టలు కుంచించుకుపోవడానికి గల కారణాలను పరిశోధకులు కనుగొన్నారు.

కొత్త బట్టల్ని మొదటిసారి నీటిలో ఉతికినప్పుడు కుంచించుకుపోవడం సాధారణ సమస్యే. ముఖ్యంగా కాటన్, లెనిన్ వంటి సహజ ఫైబర్ దుస్తులు.. ఇలాంటి సమస్యకు ఎక్కువగా గురవుతాయి. అయితే, ఈ సమస్య వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. దుస్తులు ఎందుకు కుంచించుకుపోతాయో అర్థం చేసుకోవడానికి ముందు.. అవి ఎలా తయారయ్యాయి? వాటి ఫైబర్ లక్షణాలు ఏమిటి? అనే విషయాలను తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

కాటన్, లెనిన్ వంటి సహజ ఫైబర్లు.. సెల్యులోజ్ అణువులతో ఏర్పడతాయి. తయారీ సమయంలో ఈ ఫైబర్లను కప్పి, మగ్గంపై నేసి.. వస్త్రంగా తయారు చేస్తారు. అయితే, ఈ ఫైబర్లు తేమను తీసుకున్న తర్వాత.. తమ ప్రారంభ స్థితికి తిరిగి వచ్చే లక్షణాన్ని కలిగి ఉంటాయి. అందుకే.. వాటిని ఉతికినప్పుడు నీటి తేమ తగిలి కుంచించుకుపోతాయి. సాధారణంగా కాటన్ దుస్తులు సుమారు 3 నుంచి 5 శాతం వరకూ కుంచించుకుపోతాయట. అంటే, ఒక మీటర్ పొడవు ఉన్న వస్త్రం.. ఉతికిన తర్వాత దాదాపు 3 నుంచి 5 సెంటీమీటర్లు తగ్గుతుంది. ఇది ఫైబర్ల సహజ లక్షణమని నిపుణులు చెబుతున్నారు. అలా కాకుండా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలని సలహా ఇస్తున్నారు.

కొత్త దుస్తులు మొదటిసారి ఉతికినప్పుడు కుచించుకుపోవడంతోపాటు రంగుకూడా పోతుంది. ఆ రంగు ఇతర దుస్తుల్ని పాడు చేస్తుంది. దీనిని నివారించాలంటే.. దుస్తులు ఉతికే నీటిలో కొద్దిగా ఉప్పు కలిపితే సరిపోతుంది. మొదటిసారి కొత్త దుస్తుల్ని ఉతికేటప్పుడు వేడి నీటికి బదులుగా.. చల్లటి నీటిని ఉపయోగించాలి. దీనివల్ల ఫైబర్లు అంతగా సంకోచించవు. కొన్నిరకాల కొత్త దుస్తులను డ్రై వాష్ చేయిస్తే.. రంగు పోకుండా, సైజు మారకుండా ఉంటాయి. కాటన్, లెనిన్ దుస్తులు కొనే సమయంలోనే.. కొంచెం పెద్ద పరిమాణంలో ఉండేవాటిని కొనుగోలు చేయడం మంచిది.

# రోడ్డు భద్రతకు ఆరోగ్యమే బలం

### జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కమాన్ పూర్ : 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకుని బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్మికులు,లారీ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో అల్ట్రాటెక్ ట్రక్ యార్డ్ లారీ ట్రాన్స్‌పోర్ట్ ప్రాంగణంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని అల్ట్రాటెక్ లాజిస్టిక్ జనరల్ మేనేజర్ మధుకర్ సంగా ప్రారంభించారు. ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి,శరత్ మాక్స్ విజన్ కరీంనగర్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో కార్మికులు, డ్రైవర్లకు గుండె వ్యాధుల నిర్ధారణతో పాటు కంటి పరీక్షలు చేపట్టారు. శిబిరానికి హాజరైన వారికి బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఈసీజీ,2డి ఎకో,సమగ్ర కంటి పరీక్షలు చేశారు. చికిత్స అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,రోడ్డు భద్రతకు వాహనాల పరిస్థితి ఎంత ముఖ్యమో డ్రైవర్ ఆరోగ్యం కూడా అంతే కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న డ్రైవర్ మాత్రమే సురక్షితంగా వాహనం నడిపి ప్రమాదాలను నివారించగలడని, గుండె,కంటి సమస్యలు ఉన్నప్పుడు వాహన నిర్వహణలో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందుకే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ లాజిస్టిక్స్ సయ్యద్ మునీర్ జానీ, శాంతనో జాంబరే,ఆసుపత్రి సీఈవో శంకరప్రసాద్ రెడ్డి,క్యాంప్ ఇన్‌చార్జ్ గజవెల్లి గణేష్,ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. కార్మికులు,లారీ డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు.

# జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమమే

### ఉద్యమకారుడు మారవేణి రంజిత్ కుమార్




రాజన్న సిరిసిల్ల : జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమమేనని, ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనకాడబోమని జిల్లా ఉద్యమకారుడు మారవేణి రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో జిల్లా ఉద్యమకారులతో కలికలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతం అభివృద్ధి చెందాలని గత ప్రభుత్వం, షాడో ముఖ్యమంత్రి కేటీఆర్ మెడలు వంచి సాధించిన జిల్లాను, రేవంత్ సర్కార్ జిల్లాలు రద్దు చేసి అభివృద్ధికి దూరం చేసే కుట్ర పండుతుందన్నారు. జిల్లా సాధన ఉద్యమంలో ఎంతోమంది ఉద్యమ నాయకులపైన కేసులై జైలు జీవితాలు గడిపామని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లా ఏర్పాటుకు మద్దతు పలికిన రేవంత్ రెడ్డి పునర్విభజన పేరుతో జిల్లాను రద్దు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లాను రద్దు చేస్తే రానున్న మున్సిపాల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని జిల్లా ప్రజలు బొందపెట్టి గుణపాఠం చెబుతానన్నారు. ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని, లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికావడం తప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు సమానపల్లి ప్రశాంత్, అక్కేమ్ నాగరాజు, గొండ్లే తిరుపతి, టేకు మధు హనుమాన్ పాల్గొన్నారు.

# ఎల్‌బీ నగర్ జోన్‌లో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

వనస్థలిపురం : మల్కాజ్‌గిరి పోలీసు కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి, నాగోల్, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌ల పరిధుల్లో వరుసగా చైన్ స్నాచింగ్ ఘటనలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. ఇటీవల మహిళలను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని దుండగులు బైక్‌లపై వచ్చి బంగారు గొలుసులు లాక్కొని పరారవుతున్నారు. ఈ ఘటనలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్‌లోని ఎల్‌బీ నగర్ డీసీపీ పరిధిలో మూడు పోలీస్ స్టేషన్‌ల లిమిట్స్‌లో శనివారం ఒకేసారి మూడు చోట్ల చైన్ స్నాచింగ్ ఘటనలు కలకలం సృష్టించాయి. వివరాల్లోకి వెళ్తే హయత్‌నగర్ అంజనాద్రి నగర్‌లో విజయ అనే మహిళ మెడలో నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు స్నాచర్లు 3.3 తులాల పుస్తెలతాడు లాక్కొని పరారయ్యారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లైండ్స్ కాలనీలో తన కుమారుడు (సైబర్ క్రైమ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు) వద్దకు వెళ్తున్న మణెమ్మ (58)ను వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల పుస్తెలతాడు లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్కేపురం కాలనీలో కిరాణా షాపుకు వెళ్తున్న ఆదిలక్ష్మి (40) అనే మహిళ మెడలో నుంచి బైక్‌పై వచ్చిన దుండగులు ఒకటిన్నర



తులాల పుస్తెలతాడు లాక్కొని పరారయ్యారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు చైతన్యపురి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందాలతో దర్యాప్తు: చైన్ స్నాచింగ్ ఘటనలపై పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చైన్ స్నాచింగ్‌లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు !




మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘా చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్డజెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్రప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేకప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

## యూపిలో అనూహ్య ఘటన

**పట్టుకున్న పాముతో వ్యక్తి సయ్యాటలు**

**కసితీరా కాటేయడంతో యమలోకానికి పయనం**

లక్నో:పాముతో చెలగాం ఆడిన ఓ వ్యక్తి ఏకంగా ప్రాణ్యాలు కోల్పోయాడు. ఉత్తరప్రదేశ్‌లో ఈ ఘటన జరిగింది. ఓ వ్యక్తి నాగు పామును చేతుల్లోకి తీసుకుని అతి చేశాడు. దాన్ని అటూ ఇటూ తిప్పుతూ జనం ముందు ఫోజులు కొట్టాడు. విష సర్పంతో ఆటలు.. ఏకంగా అతడి ప్రాణాలు తీసేశాయి. మూడుసార్లు అతణ్ని నాగుపాము కాటేయడంతో ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే చనిపోయాడు. ఈ సంఘటన ఉత్తర్ ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రామ్‌పూర్‌కు చెందిన 50 ఏళ్ల రాజ్ సింగ్‌కు పొలాల దగ్గర ఓ నాగుపాము కనిపించింది. సుమారు ఆరు అడుగులు ఉన్న ఆ పామును అతడు ఏ మాత్రం భయపడుకుండా పట్టుకున్నాడు. అలా పట్టుకుని.. దానితో ఆటలు ఆడటం మొదలెట్టాడు. అటూ ఇటూ తిప్పుతూ సయ్యాట ఆడాడు. తర్వాత రోడ్డు మీదకు వచ్చి మరింత దానితో గేమ్స్ ఆడాడు. పామును మెడలో వేసుకుని ఫోజులు కొడుతూ తిరిగాడు. పామును పట్టుకుని తిరుగుతున్న అతడ్ని చూసి జనం భయపడిపోయారు. అతడు దగ్గరకు వస్తుంటే దూరంగా పరుగులు తీశారు. కొంతమంది అతడికి హితవు పలికారు. పామును వదిలిపెట్టమని, లేదంటే చచ్చిపోతావని హెచ్చరించారు. అయినా కూడా రాజ్ సింగ్ వారి మాటలు పట్టించుకోలేదు. పామును చాలా ఇబ్బందిపెట్టేలా ప్రవర్తించాడు. సహనం నశించిన పాము మూడుసార్లు అతడ్ని కరిచింది. పాము కాట్ల కారణంగా అతడి పరిస్థితి విషమించింది. కొద్దిసేపటికే ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. స్థానికులు అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. రాజ్ సింగ్‌ను పరీక్షించిన వైద్యులు.. అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. ప్రస్తుతం రాజ్ సింగ్ పాముతో అతి చేసిన దృశ్యాల తాలూకా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## పైరవీ కారులను నమ్మి లబ్ధిదారులు మోసపోకూడదు : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి,తెలంగాణ దిశ :** సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులకు పైరవీ కారులను నమ్మి లబ్ధిదారులు మోసపోకూడదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం ఉదయం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం క్యాంపు కార్యాలయం లో వనపర్తి పట్టణం, వనపర్తి మండలం, పెబ్బేరు పట్టణం, పెబ్బేరు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. వనపర్తి మండలం, పట్టణానికి సంబం ధించి 36 మంది లబ్ధిదారులకు,పెబ్బేరు పట్టణం, మండలం లబ్ధిదారులకు మంజూరైన 36 చెక్కులను మొత్తం 72 చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌ఫోన్లు, టీవీలు మరింత ప్రియం!



**4-8 శాతం వరకు పెరిగే అవకాశం**

**అధిక డిమాండ్‌తో మెమరీ చిప్‌ల ధరలు పెరగడమే కారణం**

న్యూఢిల్లీ, : వచ్చే రెండు నెలల్లో దేశంలో స్మార్ట్‌ఫోన్లు, టెలివిజన్లు, ల్యాప్‌టాప్‌ల ధరలు 4-8 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. గత ఏడాది నవంబర్-డిసెంబర్‌లో 21 శాతం పెరిగిన ధరలకు అదనంగా ఈ భారం పడనున్నది. కృత్రిమ మేధ(ఏఐ), అధిక-పనితీరు గల కంప్యూటింగ్ టెక్నాలజీలను వేగంగా స్వీకరిస్తున్న దరిమిలా మెమెరీ చిప్‌లకు డిమాండు పెరగడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణం. మార్కెట్ ట్రాకర్ కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ ప్రకారం మెమరీ చిప్ మార్కెట్ హైపర్-బుల్ దశకు చేరుకుంది. గత త్రైమాసికంలో 50 శాతం పెరిగిన మెమరీ చిప్‌ల ధరలు ఈ త్రైమాసికంలో మరో 40-50 శాతం పెరగవచ్చు. ఏప్రిల్-జూన్‌లో అదనంగా 20 శాతం పెరుగుతాయని అంచనా. ఈ పరిణామం ఇప్పటికే వివో, నథింగ్ వంటి స్మార్ట్‌ఫోన్ తయారీదారులపై ప్రభావం చూపుతున్నది. జనవరిలోనే ఈ కంపెనీలు తమ ఫోన్ల ధరలను రూ. 3,000-రూ. 5,000 వరకు పెంచాయి. కొన్ని కంపెనీల తయారీదారులు మెమరీ చిప్‌లను సంపాదించేందుకు ఇబ్బంది పడుతున్నారు. కొడక్, థామ్సన్, బ్లావ్‌పంక్ట్ బ్రాండ్ల టీవీలను విక్రయించే సూపర్ ప్లాస్ట్రోనిక్స్ ఈ చిప్ కొరత కారణంగా తనకు వచ్చిన ఆర్డర్లలో కేవలం 10 శాతాన్ని మాత్రమే నెరవేర్చగలుగుతున్నది. గత నవంబర్‌లో 7 శాతం ధరలు పెంచామని, ఈనెలలో మరో 10 శాతం ధరలు పెంచుతామని, ఫిబ్రవరిలో మరో 4 శాతం పెంపు ఉంటుందని కంపెనీ సీఈవో నవనీత్ సింగ్ మార్వా తెలిపారు. రిటైల్ చెయిన్లు ఇప్పటికే ల్యాప్‌టాప్ ధరలను 5-8 శాతం పెంచగా, ధరల పెంపుపై ప్రధాన టెలివిజన్ బ్రాండ్లు ఆలోచన సాగిస్తున్నాయి. ఈ పెరుగుదల తక్షణ డిమాండుపై ప్రభావం చూపగలదని గ్రేట్ ఈస్టర్న్ రిటైల్ డైరెక్టర్ పుల్కిత్ బెయిడ్ తెలిపారు. గత ఏడాది నవంబర్-డిసెంబర్‌లో స్మార్ట్‌ఫోన్ల ధరలు 3-21 శాతం పెరిగినట్లు ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్‌ఏ) పేర్కొన్నది. రానున్న నెలల్లో స్మార్ట్‌ఫోన్ల ధరలు 30 శాతం పెరిగే అవకాశం ఉందని 1.50 లక్షల స్టోర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏఐఎంఆర్‌ఏ వెల్లడించింది.

# వ్యవసాయ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు..?


**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ :** తెలంగాణలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల అక్రమాల విచారణ రెవెన్యూ అధికారులను కలవరపెడుతోంది. 2021-2025 మధ్య కాలంలో జనగామ, రంగారెడ్డి వంటి కీలక జిల్లాల్లో పనిచేసిన తహసీల్దార్లు ఇప్పుడు ఏసీబీ విచారణకు భయపడుతున్నారు. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన లావాదేవీల్లో చలానాల మాయాజాలం, నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ ఆడిటింగ్ నిర్వహిస్తోంది. ఇప్పటికే పలువురు రైతులకు నోటీసులు జారీ కాగా.. సంక్రాంతి తర్వాత అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.తెలంగాణలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన అక్రమాల విచారణ ఇప్పుడు రెవెన్యూ శాఖలో పెను తుపానును సృష్టిస్తోంది. ప్రధానంగా భూముల క్రయవిక్రయాల్లో జరిగిన లావాదేవీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించడంతో.. గతంలో కీలక జిల్లాల్లో పనిచేసిన అధికారులు ఇప్పుడు వణికిపోతున్నారు.ముఖ్యంగా 2021 నుండి 2025 మధ్య కాలంలో జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పనిచేసిన తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బందిలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ విచారణ కమిటీలో అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా సభ్యులుగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. గతంలో తాము చేసిన భూముల బదిలీలు లేదా రిజిస్ట్రేషన్లలో ఏవైనా సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే కోణంలో సిబ్బంది ఆరా తీస్తున్నారు.ఈ కేసు ఒక ప్రాంతానికో లేదా ఒక అధికారికి సంబంధించినది మాత్రమే కాదు. రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్ ద్వారా జరిగిన రిజిస్ట్రేషన్లలో అనేక లోపాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లు తప్పుడు చలానాలను సృష్టించడం లేదా ఒకే చలానాను ఒకటి కంటే ఎక్కువ సార్లు ఉపయోగించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విచారణలో భాగంగా ఇప్పటికే అనేకమంది భూ యజమానులకు, రైతులకు రెవెన్యూ శాఖ నోటీసులు పంపింది. వారి నుంచి ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరిస్తోంది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుంచి ప్రతి రిజిస్ట్రేషన్ లావాదేవీని క్షుణ్ణంగా ఆడిటింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా లావాదేవీల్లో తేడాలు వచ్చిన వివరాలను నేరుగా ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపారు.ప్రస్తుతానికి ప్రభుత్వం నియమించిన కమిటీ కేవలం ఆధారాల సేకరణలో నిమగ్నమై ఉంది. సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత ఈ విచారణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. పోలీసులు ఇప్పటికే కొందరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తుండటంతో.. వారిచ్చే సమాచారం ఆధారంగా రెవెన్యూ అధికారులకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఆడిటింగ్‌లో 90 శాతం నివేదికలు ఇప్పటికే ప్రభుత్వానికి అందాయి. కొన్ని చోట్ల చిన్నపాటి పొరపాట్లు జరిగినట్లు అధికారులు అంగీకరిస్తున్నప్పటికీ.. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొట్టే స్థాయిలో అక్రమాలు జరిగాయా లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ కేసు తేలే వరకు తహసీల్దార్ల కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి కంటిమీద కునుకు లేకుండా పోయింది.

# పాపం... బాబు..

**తిరుపతి,తెలంగాణ దిశ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ పాలిటిక్స్ సమ్‌థింగ్ స్పెషల్. వైసీపీ మాజీ మంత్రి, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీదే అక్కడ హవా. 2009 నుంచి పుంగనూరులో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న పెద్దిరెడ్డి దూకుడుకు బ్రేకులు వేసేందుకు టీడీపీ అనేక ఎత్తులు వేసింది. 2024 ఎన్నికల్లో స్పెషల్‌గా టార్గెట్ చేసినా, ఆయన విజయాన్ని మాత్రం టీడీపీ ఆపలేకపోయిందన్న చర్చ ఉంది. గత ఎలక్షన్స్‌లో పెద్దిరెడ్డి చేతిలో టీడీపీ నేత చల్లా బాబు ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్యేగా ఓడినా..రాష్ట్రంలో అధికారం రావడంతో ఇక తిరుగుండదని భావించారట చల్లా బాబు.ఎన్నో సవాళ్లను ఫేస్ చేస్తూ దాడులు, కేసుల పాలయ్యాయని వాపోతున్నారట. 2023లో టీడీపీ అధినేత చంద్రబాబు పుంగనూరు పర్యటనలో జరిగిన విధ్వంసంలో నమోదైన నాలుగు కేసుల్లో నిందితుడిగా చల్లా బాబు కడప సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కొంతకాలం అజ్ఞాతంలో ఉండాల్సిన పరిస్థితిని కూడా ఆయన ఎదుర్కొన్నారట. 2024 ఎన్నికల్లో పుంగనూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పెద్దిరెడ్డిని ఓడించలేక పోయినా..ఆయన మెజారిటీని భారీగా తగ్గించారు చల్లా బాబు.

ఇలా ప్రతిపక్షంలో ప్రత్యర్థి పార్టీకి టార్గెట్‌గా మారిన చల్లాబాబుకు ఇప్పుడు అధికారం వచ్చాక ప్రయారిటీ దక్కట్లేదట. పవర్‌లోకి వచ్చిన తొలినాళ్లలో కాస్త దూకుడు ప్రదర్శించి హంగామా చేసినా ఇప్పుడు స్పీడు తగ్గించాల్సి వస్తోందట. ఇందుకు ప్రధాన కారణం సొంత పార్టీలోనే కొందరు ఆయన హడావుడికి అడ్డంకులు సృష్టిస్తున్నారట.పుంగనూరు టీడీపీ ఇంచార్జ్‌గా భారీ కాన్వాయ్‌తో..చల్లా బాబు చేస్తున్న హడావుడిని కొందరు సొంత పార్టీ నేతలే డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారట. టీడీపీలోనే ఒక వర్గం ఆయన్ను టార్గెట్ చేసి..హైకమాండ్ దగ్గర ఆయన పరపతిని తగ్గించే ప్రయత్నం చేస్తోందట. ఇది చల్లా బాబుకు ఇబ్బందిగా మారిందంటున్నారు. ఆయన అనుచరుల హడావుడిపైనా అధిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చల్లా బాబు పవర్‌కు బ్రేకులు వేసినట్లైందట. దీంతో చల్లాబాబు కూడా దూకుడును తగ్గించారట. జిల్లా ఇంచార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో సన్నిహితంగా ఉంటూ పుంగనూరులో మరింత బలపడాలనుకుంటున్న చల్లాబాబుకు సొంత పార్టీ నేతల పెడుతున్న ఇబ్బందులు హెడెక్‌గా మారాయట.నామినేటెడ్ పదవుల విషయంలో కూడా ఆయన వర్గానికి ఇంపార్టెన్స్ దక్కకపోవడంతో చల్లాబాబు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారట. టీడీపీ అధికారంలోకి వస్తే తమ నాయకుడికి ప్రాధాన్యత ఉంటుందని భావించిన చల్లా అనుచరులు, టీడీపీ క్యాడర్ కూడా నిరాశ చెందుతుందట. పుంగనూరులో చల్లా బాబును వ్యతిరేకిస్తున్న ఒక వర్గం..హైకమాండ్‌కు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తుందట. పుంగనూరులో చల్లాబాబు దూకుడుతో పార్టీ బలపడిందన్న అభిప్రాయం క్యాడర్‌లో ఉన్నా..ఆయనకు దక్కని ప్రాధాన్యత గురించే ఇప్పుడు ఎక్కువగా చర్చ జరుగుతోందట. దీంతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నుంచి, అధికారంలోకి వచ్చాక సొంత పార్టీలోని ఒక వర్గానికి టార్గెట్‌గా మారి చల్లా బాబు పొలిటికల్ ట్రబుల్స్ ఫేస్ చేస్తున్నారట.

# బృహన్ ముంబైలో బిజెపి కూటమి గెలుపు



**ఉద్ధవ్ ఠాక్రేకు ప్రజలు గుణపాఠం చెప్పారు**

**నటి, ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు**

ముంబై, : బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి శివసేన ఆధిపత్యానికి గండిగొట్టి బీజేపీ, శివసేన మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది తమ అందరికీ గొప్ప విజయమని అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయానికి ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, పార్టీ నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారామె. ఇదే సమయంలో గతంలో ముంబైలోని తన ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తు చేసుకుంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. గతంలో నన్ను వేధించిన వారిని, నా ఇంటిని కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని బెదిరించిన వారిని ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది. మహిళా విద్వేషులు, బంధుప్రీతి మాఫియాకు ప్రజలు సరైన చోటు చూపించారు' అని కంగనా రనౌత్ విమర్శించారు. బాంద్రాలోని కంగనా రనౌత్ కార్యాలయంపై కొంత భాగాన్ని 2020లో బీఎంసీ అధికారులు నిబంధనల పేరుతో కూల్చేశారు. దీనిపై ముంబై కోర్టును కంగన ఆశ్రయించడంతో బీఎంసీ చర్యను కోర్టు తప్పుపట్టింది. కూల్చివేతలను ఆపాలని, ఆమెకు జరిగిన నష్టాన్ని పూడ్చాలని ఆదేశించింది. మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 2,869 స్థానాలకు గానూ 1,372 స్థానాలను బీజేపీ సారథ్యంలోని మహాయుతి గెలుచుకుంది. బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌నూ కైవసం చేసుకుంది. బీఎంసీలోని 227 వార్డులకు మెజారిటీ మార్క్ 114 కాగా.. బీజేపీ-శివసేన కూటమి మెజారిటీ మార్కును దక్కించుకుంది.

# ఇరాన్ అశాంతికి బయటి శక్తుల ఆజ్యం




ఇరాన్ ఆధునిక చరిత్రలోనే అత్యంత తీవ్రమైన సంక్షోభాల్లో ఒకదాన్ని ఎదుర్కొంటోంది. ఆర్థిక కష్టాలపై ప్రారంభమైన నిరసనలు దేశవ్యాప్తం గా విస్తరించి, సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖామెనీ అధికారానికి నిరంతర సవాలుగా మారింది. హింస పెరుగుతున్న వేళ, ఉరిశిక్షల బెదిరింపులు, దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ నిలిపివేత, అలాగే ముఖ్యంగా అమెరికా వంటి విదేశీ శక్తుల జోక్యంౌఇరాన్ అంతర్గత కలకలిని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మానవ హక్కుల సంస్థలు పరిస్థితులు వేగంగా క్షీణిస్తున్నాయని హెచ్చరిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి అగెస్ కాలమార్డ్, నిరసనలను అణిచివేయడానికి ”త్వరిత విచారణలు, యాదచ్ఛిక ఉరిశిక్షలు” మళ్లీ ఉపయోగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2022లో జరిగిన ఉమెన్, లైఫ్, ఫ్రీడం ఉద్యమం తరువాత చోటుచేసుకున్న సామూహిక ఉరిశిక్షలను ఆమె గుర్తు చేశారు. దాదాపు సంపూర్ణ ఇంటర్నెట్ బ్లాక్‌ఔట్ కారణంగా హత్యలు, అరెస్టుల నిజమైన పరిమా ణాన్ని నిర్ధారించడం అసాధ్యంగా మారింది. అశాంతి వ్యాప్తి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఇరాన్‌లోని 31 ప్రావిన్సులన్నింటిలోనూ నిరసనలు చెలరేగాయి. 180కు పైగా నగరాల్లో వందలాది ప్రదర్శన లు నమోదయ్యాయి. ఇటీవలి వారాల్లో కనీసం 850 మంది మరణిం చారని, 2,300 మందికి పైగా అరెస్టయ్యారని హక్కుల సంఘాలు అంచనా వేస్తున్నాయి. బ్లాక్‌ఔట్ వల్ల కుటుంబాలు పరస్పరం సంబం ధాలు కోల్పోయాయి. ఇదంతా జరుగుతుండగానే భద్రతా బలగాలు తమ దమన చర్యలను మరింత కఠినతరం చేశాయి. తాజా నిరసనలకు కారణం ఆర్థిక పతనం. ఇరానియన్ రియాల్ చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం సుమారు 40 శాతానికి చేరింది. ఆహారం, ఇంధన ధరలు ఆకాశాన్నంటాయి. పెట్రోల్ ధరల పెంపు, చాలా వస్తువులపై సబ్సిడీ మారకపు రేట్ల రద్దు ఇవన్నీ అనేక కుటుంబాలను అంచుల దాకా నెట్టాయి. అయితే నిరసనలు త్వరలోనే ఆర్థిక అంశాలను దాటి, రాజకీయ దమనంపై ఉన్న కోపాన్ని ప్రతిబింబించాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘర్షణాత్మక ధోరణి అవలంభించారు. నిరసనలు కొనసాగించాలని ఇరానీయులను ప్రోత్సహిస్తూ, నిరసనకారులకు ఉరిశిక్షలు అమలు చేస్తే ”తీవ్ర చర్యలు” తీసుకుంటామని తెహ్రాన్‌కు హెచ్చరించారు. ఇరాన్‌లో ”గెలవాలి” అనేదే తన లక్ష్యమని ట్రంప్ చెప్పారు, వేగవంతమైన, బలప్రయోగాత్మక చర్యల సంకేతాలిచ్చారు. అయితే ఇవి మధ్యప్రాచ్యంపై అమెరికా దష్టిని తగ్గించాలని, ఇతర దేశాలపై రాజకీయ మార్పులు రుద్దకూడదని చెప్పిన కొద్ది వారాల క్రితమే విడుదలైన వాషింగ్టన్ జాతీయ భద్రతా వ్యూహానికి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. సెనేటర్ బెర్నీ శాండర్స్, అమెరికా సైనిక జోక్యం ఘోరమైన తప్పిదమని హెచ్చరిస్తూ, గత జోక్యాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. హింసాత్మక దమనాన్ని ఆపాలని, ఇంటర్నెట్‌ను పునరుద్ధరించాలని, స్వేచ్ఛాయుత ఎన్నికలకు మద్దతు ఇవ్వాలని వాషింగ్టన్ కోరాలని ఆయన అభిప్రాయం. బాహ్య ఒత్తిడి ముఖ్యంగా సైనిక బెదిరింపులు తాము సహాయపడాలనుకునే ప్రజలకే నష్టం చేస్తాయన్న విస్తత ఆందోళనను ఇది ప్రతిబింబిస్తుంది.

# పడిపోతున్న ఇరాన్ కరెన్సీ..



న్యూఢిల్లీ, ,: ఇరాన్ ఆర్థిక వ్యవస్థ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోంది. ఆర్థిక సంక్షోభం రోజురోజుకూ తీవ్రమవుతోంది. దేశ కరెన్సీ రియాల్ విలువ పతనం ఆగడం లేదు. దీంతో ప్రజలు పెరిగిన నిత్యావసర ధరతో ఆందోళనలు ఉధృతం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక డాలర్ విలువ ఇరాన్‌లో 14 లక్షల రియాల్‌కు చేరింది. దీంతో సామాన్యులు రోజువారీ అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొంది. భారత రూపాయితో పోల్చితే, కేవలం రూ.90తో 14 లక్షల రియాల్స్ పొందవచ్చు. గత డిసెంబర్‌లో సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు మొహమ్మద్ రెజా ఫార్జిన్ రాజీనామా చేశారు. గత జూన్‌లో ఇజ్రాయిల్‌తోప్రారంభమైన యుద్ధం ఇరాన్ పతనాన్ని వేగవంతం చేసింది. అమెరికా యూక్లియర్ సైట్లపై దాడులు, ఐకేయరాష్ట్ర సమితి ఆంక్షలు ఆర్థికాన్ని కుంగదీశాయి. 2018లో ట్రంప్ పాలిసీతో జిల్లెడిన ఆయిల్ ఎగుమతులు, విదేశీ ముద్ర లభ్యతతగ్గడం సమస్యలనుమరింత తీవ్రతరం చేశాయి. 1979 విప్లవ సమయంలో డాలర్ విలువ 70 రియాల్స్‌కు సమానంగా ఉండేది. 2026 ప్రారంభంలో 14 లక్షలకు చేరింది. 40 ఏళ్లలో విలువ 20,000 రెట్లు పడిపోయింది. 2025లో మాత్రమే 45 శాతం క్షీణత. బంక్ డబ్బులు కరిగిపోతాయని భయపడి పౌరులు డాలర్లు, బంగారు కొనుగోళ్లకు దూకుతున్నారు. డిసెంబర్‌లో తెహ్రాన్ గ్రాండ్ బజార్ వ్యాపారులు ధరల పెరుగుదలతో ఇబ్బంది పద్దారు. రియాల్ పతనంతో రుణాలు పెరిగి, విద్యార్థులు, కార్మికులు ఆందోళన చెందుతున్నారు. జొమ్హౌరి అవెన్యూలో ప్రారంభమైన ఇది ఇప్పుడు అయతోల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ఇస్లామిక్ రిపబ్లిక్‌పై పోరుగా మారింది. 2022లో మహ్సా అమినీ మరణం తర్వాతి అల్లర్లు ఇప్పటి అగ్నిపర్వతాన్ని పెంచాయి. ఇరాన్ సంక్షోభం భారత్‌పైనా ప్రభావం పడే అవకావం ఉంది. మన దేశం గతేడాది 1.24 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను ఎగుమతి చేసింది. 0.44 బిలియన్ డాలర్ల ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 1.68 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలో రూ.15 వేల కోట్లకుపైనే. ఆర్థిక సంక్షోభం కారణంగా ఎగుతులు నిలిచిపోయే ప్రమాదం ఉంది.

# సంక్షేమం సరే.. ప్రజాసమస్యలు సంగతేంటీ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో ప్రస్తుతం సంక్షేమం వర్సెస్ అభివృద్ధి అనే అంశం హాట్ టాపిక్ గా మారుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఆరు గ్యారెంటీల అమలుకు పెద్దపీట వేసింది. 2025-26 బడ్జెట్‌లో ఏకంగా రూ. 56,000 కోట్లను కేవలం ఈ గ్యారెంటీల కోసమే కేటాయించడం ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తోంది. అయితే, ప్రజలను నేరుగా ఆకట్టు కునే నగదు బదిలీ, ఉచిత పథకాలపై పెడుతున్న దృష్టి, రాష్ట్ర భవిష్యత్తు కు కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనపై తగ్గిపోతోందనే విమర్శ లు వినిపిస్తున్నాయి. రోడ్ల మరమ్మతులు, మురుగునీటి పారుదల వంటి ప్రాథమిక పనులు కూడా నిధుల లేమితో అగిపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణం అవుతోంది. ముఖ్యంగా గతంలో ఆర్భాటంగా ప్రకటించి శంకుస్థాపనలు చేసిన పలు ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగో చరంగా మారింది. ఉదాహరణకు, ఓఓూ రెండో దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటాగా ఇవ్వాల్సిన సుమారు రూ. 381 కోట్లు విడుదల చేయకపోవడంతో ఆ ప్రాజెక్టు పట్టాలెక్కడం లేదు. అదేవిధంగా, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధుల బకాయిలు పెరిగిపోవడం వల్ల పనులు మందగించాయి. కేవలం రైల్వేలే కాకుండా, సాగునీటి రంగంలో అత్యంత కీలకమైన దేవాదుల వంటి ప్రాజెక్టులు నిధుల కొరత కారణంగా 2025 నాటికి పూర్తి కావాల్సిన గడువును దాటి 2027కు వాయిదా పడ్డాయి. ప్రభుత్వ వ్యూహం ప్రధానంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పేదలకు తక్షణ ఊరటనివ్వడం చుట్టూ తిరుగుతోంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి వంటి పథకాలు లబ్ధిదారులకు మేలు చేస్తున్నా.. దీర్ఘకాలికంగా ఆదాయాన్ని సృష్టించే మౌలిక సదుపాయాల కల్పన అటకెక్కడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపా యల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో, కొత్త పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీనివల్ల గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న అభివృద్ధి పనులు సైతం నిలిచిపోయి, ప్రజలు రోజువారీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ , రీజినల్ రింగ్ రోడ్ వంటి భారీ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో భూసేకరణ సవాళ్లు, నిధుల సమీకరణ పెద్ద అడ్డంకు లుగా మారాయి. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం వంటి అత్యవసర ప్రాజెక్టుల విషయంలో శంకుస్థాపన చేసినా, అసలు పనులు ప్రారంభం కావడానికి నెలల తరబడి సమయం పడుతోంది. ఆరోగ్య, విద్యా రంగాల్లో మౌలిక వసతుల లేమిపై నిరసనలు వ్యక్తమవుతున్నా యి. ఆరు గ్యారెంటీల అమలు కోసం చేస్తున్న అప్పులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే అవకాశం ఉండటంతో, భవిష్యత్తులో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం మరింత కష్టతరం కానుందిన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కేవలం సంక్షేమ పథకాలతోనే ఓటర్లను మెప్పించవచ్చని భావించడం ప్రభుత్వానికి రాజకీయంగా రిస్క్ తో కూడుకున్న వ్యవహారమే. ఎందుకంటే, ప్రజలు పథకాలతో పాటు మెరుగైన రోడ్లు, సాగునీరు, మౌలిక సదుపాయాలను కూడా కోరుకుం టారు. నిధులన్నీ పథకాలకే మళ్లిస్తూ, కంటికి కనిపించే అభివృద్ధిని విస్మరించడం వల్ల మధ్యతరగతి, పట్టణ ఓటర్లలో వ్యతిరేకత మొదలవుతోంది. సంక్షేమానికి, అభివృద్ధికి మధ్య సరైన సమతుల్యత పాటించకపోతే, అది రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణలో కుల రాజకీయాలు సాధ్యమేనా..?

**కరీంనగర్,తెలంగాణ దిశ :** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రెండు పడవలపై కాళ్లు పెట్టకూడదు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి తో అధికారంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ తెలంగాణలోనూ పార్టీని విస్తరించాలని భావిస్తున్నట్లు కనపడుతుంది. ఇటీవల కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం పర్యటనలో భాగంగా ఒక రిసార్ట్ లో తెలంగాణ జనసేన నేతలు, కార్యకర్తలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. అయితే పవన్ కల్యాణ్ ను అభిమానించే వారు తెలంగాణలో లేరని కాదు. అది సినిమా హీరోగానే అభిమానించే వాళ్లు. అంతే తప్ప రాజకీయంగా ఆయనను ఓన్ చేసుకునే వారు దాదాపుగా లేరనే చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు,తెలంగాణ పాలిటిక్స్ కు చాలా తేడా ఉంది. ఇక్కడ కుల రాజకీయాలు అస్సలు పనిచేయవు. అలాగే సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. గతంలో జరిగిన అనేక ఎన్నికలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అందుకే వైసీపీ తెలంగాణలో దుకాణం మూసేసింది. తన పార్టీని ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే పరిమితం చేసింది. అసలు జగన్ తెలంగాణ రాజకీయాల్లో వేలు కూడా పెట్టడం లేదు. ఇక కూటమిలో తన మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ కూడా దాదాపు అదే బాటలో పయనిస్తుంది. తెలంగాణలో టీడీపీ ఇంతవరకూ రాష్ట్ర కమిటీని కూడా ఏర్పాటు చేయలేదు. జగన్, చంద్రబాబును చూసినట్లుగానే పవన్ కల్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ వాసిగానే తెలంగాణ ప్రజలు చూస్తారు. అంతే తప్ప తండోపతండాలుగా వచ్చి ఓట్లు గుమ్మరించే సీన్ మాత్రం లేదనే చెప్పాలి. అందుకే ఆంధ్రప్రదేశ్ లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటే మంచిది. పార్టీ పెట్టి ఇన్నేళ్లయినా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని నియోజకవర్గాల్లో జనసేన లేదు. ఇది వాస్తవం. అలాంటిది తెలంగాణలో రాజకీయం చేసి చేతులు కాల్చు కోవడంతప్ప మిగిలేది ఏమీ ఉండదన్నకామెంట్స్ వినపడుతున్నా యి. బహుశబీజేపీతో పొత్తుపెట్టుకున్నప్పటికీ ఇక్కడపెద్దగా రాజకీ యంగా ఒరిగేది లేదు. వచ్చేది లేదు. అందుకే ముందు ఆంధ్రప్రదేశ్ లో పార్టీపై ఫోకస్ పెట్టి వచ్చే ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలిచి ముఖ్య మంత్రి పదవికి దగ్గర దారి ఏర్పరుచుకుంటే మంచిదన్న సూచనలు పవన్ కల్యాణ్ కు కొందరు సోషల్ మీడియా వేదికగా చెబుతున్నారు. మరి పవన్ చెవికి ఈ మాటలు ఎక్కుతాయో? లేదో? చూడాలి.


# యూపీఐ ద్వారా పీఎఫ్ విత్‌డ్రా!

## బ్యాంకు ఏటీఎంల ద్వారా నగదు ఉపసంహరణ ఏప్రిల్‌నాటికి అందుబాటులోకి




న్యూఢిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) చందాదారులు తమ ఈపీఎఫ్‌ను యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా నేరుగా తమ బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసుకునే అవకాశం ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుంది. ఈపీఎఫ్‌లో కొంత నిష్పత్తిలో సొమ్మును మినహాయించి, అత్యధిక సొమ్ము ను చందాదారులకు అందుబా టులో ఉంచేందుకు, ఆ సొమ్మును యూపీఐ విధానంలో తమ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడానికి వీలు కల్పించే ప్రాజెక్టును కార్మిక మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేస్తున్నది. ఈపీఎఫ్‌వోతో అనుసం ధానం చేసిన బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయడానికి అందుబాటులో ఉన్న అర్హత గల ఈపీఎఫ్ బ్యాలన్స్‌ను చందాదారులు తెలుసుకోగలు గుతారు. అనుసంధానం చేసిన యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్) పిన్‌ను ఉపయోగించి, లావాదేవీని పూర్తి చేయవచ్చు. దీని వల్ల ఈపీఎఫ్‌వో చందాదారుల బ్యాంకు ఖాతాల్లోకి సొమ్ము సురక్షితంగా బదిలీ అవుతుంది. ఆ సొమ్మును బ్యాంకు ఏటీఎంల ద్వారా తీసుకోవచ్చు. ఈ విధానం సజావుగా అమలయ్యేందుకు సాఫ్ట్‌వేర్ సమస్యలను పరిష్క రించే ప్రయత్నంలో ఈపీఎఫ్‌వో ఉంది.

# భాగ్యనగరం.. వామ్మో... కాలుష్యం...!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** పరిశ్రమలు నగరమంతటా చెల్లాచెదురుగా విస్తరించి ఉన్నాయి. ఇది వ్యవస్థీకృత పరిశ్రమల జోనింగ్ సూత్రాలను ఉల్లంఘిస్తోంది. నగర విస్తరణ సమయంలో శాస్త్రీ య విశ్లేషణలు, పౌర సంప్రదింపులు ఎక్కువగా లేకపోయాయి. ఒకప్పుడు హైదరా బాద్‌లో మూసారాంబాగ్ వంటి చారిత్రక 'బాగ్‌లు', అనేక చెరువులు ఉండేవి. కానీ అవి కనుమరుగవడం గాలి నాణ్యతపై నే రుగా ప్రభావం చూపింది. ప్రజా రవాణా ఇప్పటికీ విశ్వసనీయంగా లేకపోవడం, అం దుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు వ్యక్తిగత వాహనాలపై ఆధారపడాల్సి రావడం మరో ప్రధాన కారణం. 'హైదరాబాద్‌లో ఇప్పుడు ద్విచక్ర, త్రిచక్ర వాహనాల సాంద్రత అత్యధికంగా ఉ ంది. ఏటా లక్షల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయి, దీనివల్ల ఉద్గారాలు గణనీయం గా పెరుగుతున్నాయ'ని ఒక పౌరుడు తెలిపారు. ప్రణాళిక లేని పరిశ్రమల అభివృద్ధి, ముఖ్యంగా రసాయన, ఔషధ పరిశ్రమలు, కాలుష్య భారాన్ని మరింత పెంచుతూ హైదరాబాద్ గాలిని రసాయనపరంగా మరింత విషపూరితంగా మారుస్తున్నాయి. కాలుష్యానికి మరో ప్రధాన కారణం హైదరాబాద్‌లో శాస్త్రీయ పట్టణ ఘన వ్యర్థాల నిర్వహణ లేకపోవడమే. 'చెత్తను తరచుగా కాల్చడం లేదా రోడ్ల పక్కన పడేయడం జరుగుతోంది. భారీ చెత్త కొండలు ఏర్పడి, జవహర్‌నగర్ వంటి ప్రాంతాలు డంపింగ్ యార్డులుగా మారా యి. ఇది పౌరులూ, జీహెచ్ఎంసీ రెండింటికీ చెందిన వైఫల్యం' అని ఆయన వివరించారు. అత్యంత కీలకమైన చివరి అంశం పౌర స్ఫూ ర్తి అని ప్రొఫెసర్ రెడ్డి పేర్కొన్నారు. గాలిలో నూ, నీటిలోనూ మైక్రో ప్లాస్టిక్స్ ఉన్నాయని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణను రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ(జీ) తప్పనిసరిగా పేర్కొన్నప్పటికీ, పౌరులు పర్యావరణా న్ని దెబ్బతీసే ఆచారాలను కొనసాగిస్తూనే ఉన్నారని ఆయన విమర్శించారు. స్థిరమైన ప్రణాళికలు అమలు చేయడానికి ప్రత్యేక రాష్ట్ర పర్యావరణ అభివృద్ధి కమిషన్ ఏర్పా టు చేయాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ వ్యవస్థపై మరింత బలమైన బాధ్యత నిర్ధారణ అవసరమని డిమాండ్ చేశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి చెందిన పర్యావరణ శాస్త్రవేత్త శరత్ కుమార్ హైదరాబాద్‌లో కాలుష్యం ఉందని అంగీకరించినప్పటికీ, అది ఢిల్లీ స్థాయికి చేరదని అన్నారు. 'ఏఐక్యూను అర్థం చేసుకోవడంలో చాలాసార్లు గందరగోళం ఏర్పడుతుంది. మనకు 50-100 మంచి స్థాయి, 100-200 సంతృప్తికర స్థాయి. ఢిల్లీ ఏఐక్యూ గణాంకాలు జాతీయ సగటుగా తీసుకోవడం వల్ల అవి తరచూ తప్పుగా అర్థం చేసుకోవాల్సి వస్తుంద'ని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో ఏఐక్యూ ప్రాంతానికి, ప్రాంతానికి చాలా తేడా ఉంటుందని, సనత్‌నగర్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల ఆధారంగా మారుతుందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కూడా కొన్నిసార్లు కాలుష్యాన్ని తాత్కాలికంగా పెంచుతాయని తెలిపారు. ఐఐటీ కాన్పూర్‌తో కలిసి దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్వహించిన సోర్స్ అపోర్షన్‌మెంట్ అధ్యయనం ప్రకారం రోడ్డు ధూళి 27--30 శాతం, వాహనాలు మరో 20--30 శాతం, పరిశ్రమలు సుమారు 15 శాతం కాలుష్యానికి కారణమని వెల్లడైంది. ప్రస్తుతం దాదాపు 500 అనుబంధ పరిశ్రమలను కవర్ చేసే కార్యాచరణ ప్రణాళిక అమల్లో ఉందని ఆయన తెలిపారు. ఇందులో ఆకస్మిక తనిఖీలు, వాహనాల పర్యవేక్షణ, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం, చార్జింగ్ మౌలిక వసతుల విస్తరణ, మొక్కల నాట్లు, రియల్‌టైమ్ గాలి నాణ్యత పర్యవేక్షణ వంటి చర్యలు ఉన్నాయి. 'మన అవగాహన, చర్యలే కీలకం. ఉ ల్లంఘనలను అరికట్టడంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత అవసరమ'ని శరత్ కుమార్ అన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కే పురుషోత్తం రెడ్డి ఒక కఠిన హెచ్చరిక జారీ చేస్తూ హైదరాబాద్ నిజంగానే ఢిల్లీ దిశగా కదులుతోందని అన్నారు. ఢిల్లీ భౌగోళిక పరిస్థితులు అక్కడి కాలుష్యాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయని ఆయన వివరించారు. హిమాలయాలు, ఉత్తర పర్వత శ్రేణులు గోడలా నిలిచి, గాలిని అడ్డుకుంటాయని, దాంతో ధూళి అక్కడే చిక్కుకుపోతుందని చెప్పారు. అనేక ప్రాంతాల నుంచి వచ్చే ధూళి, థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుకతో కలిసిపోయి, సూక్ష్మ కణాలను పెంచి గాలిని అత్యంత విషపూరితంగా మారుస్తోందని ఆయన అన్నారు. ఢిల్లీ అభివృద్ధిని ప్రణాళిక చేయడంలో పర్యావరణ పరిమితులను పర్యావరణ ఆయన తెలిపారు. భారత ప్రభుత్వం అప్పుడప్పుడు మాత్రమే జాతీయ పట్టణీకరణ కమిషన్లను ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు.

# ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు


న్యూఢిల్లీ, :ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యం లో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయు లు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయ డంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్ నెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు

# మరో హిందీ మూవీలో తమన్నా




తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బ్డెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనా లు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.

# 'కన్నెపిట్టరో కన్నుకొట్టరో'.. అదిరిపోయిన అడివి శేష్ 'డెకాయిట్' టీజర్




టాలీవుడ్ నటుడు అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'డెకాయిట్' ఒక ప్రేమ కథ అనేది ఉపశీర్షిక. ఈ ప్రాజెక్ట్ ద్వారా షానీల్ డియో అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కానున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి చిత్రబృందం సినిమా టీజర్‌ను విడుదల చేసింది. నాగార్జున సినిమాలోని ఐకానిక్ సాంగ్ 'కన్నెపిట్టరో కన్నుకొట్టరో' బ్యాక్‌గ్రౌండ్ పాటతో ఈ టీజర్ మొదలవ్వగా.. ఫుల్ యాక్షన్ డ్రామాగా ఈ టీజర్ సాగింది. ఇందులో అడివిశేష్, మృణాల్ ఠాకూర్ దొంగలుగా నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుంది. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండగా.. మార్చి 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# నాగబంధం క్లైమాక్స్ కోసమే అన్ని కోట్లా..?



టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు తెరకెక్కించి వన్ ఆఫ్ దిలీడింగ్ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్‌గా నిలిచిన వారిలో ఒకరు అభిషేక్ నామా. డెవిల్ తర్వాత ఈ ప్రొడ్యూసర్ కమ్ డైరెక్టర్ నుంచి వస్తున్న చిత్రం నాగబంధం. అడ్వెంచరస్ మైథలాజికల్ డ్రామా నేపథ్యంలో పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ్ ఆలయాల్లో గుప్త నిధుల ఆవిష్కరణల స్ఫూర్తిగా వస్తోన్న ఈ చిత్రంలో పెదకాపు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విరాట్ కర్ణ లీడ్ రోల్‌లో నటిస్తు న్నాడు. ఈ మూవీ క్లైమాక్స్ ఇదివరకెన్నడూ లేని విధంగా చిత్రీకరిస్తు న్నారట. తాజా టాక్ ప్రకారం ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ రామానాయుడు స్టూడియోస్‌లో నిర్మించిన అద్భుతమైన మైథలాజికల్ సెట్‌లో క్లైమాక్స్‌ను షూట్ చేస్తున్నారు. ఈ సీక్వెన్స్ కోసం ఏకంగారూ. 20కోట్లు ఖర్చు చేస్తున్నారంటే విజువల్స్ ఏ రేంజ్‌లో ఉండబోతు న్నాయో అర్థం చేసుకోవచ్చు. గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ కొరియో గ్రఫర్‌ఈ హై ఆక్టేన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్టు సమా చారం. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నభానటేశ్, ఐశ్వర్య మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్,తారక్ సి నిమాస్ బ్యానర్లపై అభిషేక్ నామా, కిశోర్ అన్నపురెడ్డి,లక్ష్మి ఐరాసం యుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్ స్టోరీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్‌చేశారు మేకర్స్.

# "నా రూమ్‌లో ఆత్మ కనిపించింది": కృతి శెట్టి

యువ కథానాయిక కృతి శెట్టి ఇటీవల ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెన్నులో వణుకు పుట్టించే అనుభవాన్ని పంచుకున్నారు. సినిమా షూటింగ్‌కు ఒక్క రోజు ముందు హొటల్ రూమ్‌లో తనకూ, తన అమ్మకూ ఆత్మలాంటి ఆకారం కనిపించిందని పేర్కొన్నారు. ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'ఉప్పెన' చిత్రంతో ఒక్కసారిగా స్టార్‌డమ్ అందుకున్న కృతి శెట్టి, తరువాత వరుస సినిమాల్లో నటించినప్పటికీ పెద్ద విజయాలు అందుకోలేకపోయింది. దీంతో తమిళం,
మలయాళం రంగాల్లో అవకాశాలపై దృష్టి పెట్టిన ఆమె ప్రస్తుతం కార్తీ హీరోగా నటించిన వా వాతియర్ (తెలుగులో 'అన్నగారు వస్తారు') మూవీ ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ఈ క్రమంలో కృతి మాట్లాడుతూ.. అన్నగారు వస్తారు షూటింగ్‌కు ఒక రోజు ముందు నేను, మా అమ్మ హొటల్‌లో ఉండగా ఆత్మ లాంటి ఆకారం కనిపించిందని చెప్పింది. వెంటనే లైట్ ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో ఆ ఆకారం మాయమైందని చెప్పింది.



# 'డేవిడ్ రెడ్డి'లో చరణ్, శింబు గెస్ట్ రోల్స్‌పై స్పందించిన మంచు మనోజ్



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ హీరోగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'డేవిడ్ రెడ్డి'. ఈ సినిమాలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, నటుడు శింబు అతిథి పాత్రల్లో కనిపించనున్నారంటూ గత కొన్ని రోజులుగా వస్తున్న ప్రచారానికి మనోజ్ తెరదించారు. ఆ వార్తల్లో నిజం లేదని, ఇప్పటివరకూ ఆ పాత్రల కోసం తాము ఎవరినీ సంప్రదించలేదని స్పష్టం చేశారు. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ చిత్రంగా 'డేవిడ్ రెడ్డి' తెరకెక్కుతోంది. బుధవారం హైదరాబాద్‌లో ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు మనోజ్ బదులిస్తూ.. "సినిమాలో అతిథి పాత్రలకు మంచి స్కోప్ ఉంది. కానీ, ఆ పాత్రల కోసం ఇంకా ఎవరినీ ఫైనల్ చేయలేదు. దానికి ఇంకా చాలా సమయం ఉంది. సమయం వచ్చినప్పుడు తప్పకుండా ఆ వివరాలు నేనే వెల్లడిస్తాను" అని వివరించారు.ఈ సినిమాలో 'వార్ డాగ్' అనే ప్రత్యేకమైన బైక్ కీలక పాత్ర పోషిస్తుందని మనోజ్ తెలిపారు. ప్రభాస్ నటించిన 'కల్కి' చిత్రంలోని 'బుజ్జి' కారును రూపొందించిన బృందమే ఈ బైక్‌ను కూడా తయారు చేసిందని చెప్పారు. సుమారు 700 కేజీల బరువుండే ఈ బైక్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని ఆయన అన్నారు. మనోజ్ సినీ పరిశ్రమలో 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టులో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రకటించారు. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.

# తారాపథంలో తిరుగులేని విజయాలు



కథానాయికలు రష్మిక మందన్న, రుక్మిణి వసంత్ ఈ ఏడాది అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. సినిమాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని, రేటింగ్స్‌ను అందిస్తూ సినీ ప్రేమికుల అభిమానాన్ని పొందిన ఇంటర్నెట్ మూవీ డేటాబేస్ (ఐఎండీబీ) సంస్థ ఈ ఏడాది భారతీయ సినిమాలో వివిధ కేటగిరీలలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీనటులు, దర్శకుల జాబితాను విడుదల చేసింది. ఇందులో రష్మిక మందన్న, రుక్మిణి వసంత్ చోటు సంపాదించారు. రష్మిక మందన్న ఈ ఏడాది తిరుగులేని విజయాలను సాధించింది. ఆమె నటించిన 'ఛావా' 'థామా' 'కుబేర' 'గర్ల్‌ఫ్రెండ్' చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఇక రుక్మిణి వసంత్ 'కాంతార చాప్టర్-1'తో దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. దీనితో పాటు 'ఏస్' 'మదరాసి' చిత్రాలు సైతం ఈ భామకు మంచి గుర్తింపును తెచ్చాయి. ఇక ఐఎండీబీ జాబితాలో హిందీ చిత్రం 'సైయారా' జోడీ అహాన్ పాండే,అనీత్ పడ్డా తొలి రెండుస్థానాలను కైవసం చేసుకున్నారు. 40కోట్ల బడ్జెట్‌తో తీసిన 'సైయారా' బాక్సాఫీస్ వద్ద 400కోట్లకుపైగా వసూళ్లనుసాధించడం విశేషం. 'కూలీ' చిత్రంలోఅతిథి పాత్రలో మెరిసిన అమీర్‌ఖాన్ మోస్ట్‌పాపులర్ యాక్టర్స్ జాబితాలో మూడో స్థానంలో నిలిచారు. దర్శకులు మోహిత్ సూరి (సయారా), లోకేష్ కనకరాజ్ (కూలీ), అనురాగ్‌కశ్యప్ (నిశాంచి, బందర్) అత్యంత ప్రజాదరణ పొందిన దర్శకులుగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

# 1000 కోట్ల ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో భారీ చర్చ

భారీ బడ్జెట్, అత్యాధునిక సాంకేతికత, భారీ విజువల్స్ .. ఈ మూడు పదాలు చెప్పగానే గుర్తుకు వచ్చే పేరు దర్శకుడు శంకర్. 'జెంటిల్‌మన్' నుండి 'రోబో' వరకు భారతీయ సినిమాకు కొత్త దారులు చూపించిన ఈ మెగా డైరెక్టర్ ఈ మధ్య కాలంలో అనుకున్న స్థాయి ఫలితాలు అందుకోకపోవడంతో విమర్శల పాలయ్యారు. '2.0'కి వచ్చిన మిక్స్ రెస్పాన్స్, ఆ తర్వాత 'ఇండియన్ 2', 'గేమ్ ఛేంజర్' డిజాస్టర్ ఫలితాలు శంకర్ ప్రతిష్ఠను గణనీయంగా దెబ్బతీశాయి. ఈ నేపథ్యంలో ఆయన తీసుకునే ప్రతి నిర?యం నిర్మాతలలో ఆందోళన కలిగిస్తోంది.
తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో శంకర్ చేసిన కీలక ప్రకటన ఇప్పుడు తమిళ-తెలుగు సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ప్రముఖ రచయిత సు.వెంకటేశన్ రాసిన నవల వేల్పారి ఆధారంగా భారీ సినిమా తీయబోతున్నట్లు ఆయన తెలిపారు.
ఏకంగా లక్షకు పైగా కాపీలు అమ్ముడైన చారిత్రక నవల 'వేల్పారి'. దీనిపై సినిమా అంటే అందరిలో ఆసక్తి మరింత పెరిగింది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' స్థాయి టెక్నాలజీని ఈ సినిమాలో ఉపయోగిస్తాను అని శంకర్ వెల్లడించారు. దీంతో ఈ సినిమా బడ్జెట్ రూ.1000 కోట్లకు పైగానే ఉండే అవకాశం ఉందని కోలీవుడ్ టాక్. శంకర్ భారీ బడ్జెట్, షూటింగ్ ఆలస్యం, ఎక్కువ ఖర్చులు నిర్మాతలకు భయానకంగా మారింది. 'ఇండియన్ 2' ఆలస్యం వల్ల లైకా ప్రొడక్షన్స్ భారీ నష్టాలు వచ్చాయి.
'గేమ్ ఛేంజర్' తో దిల్ రాజుకు భారీ ఒత్తిడి నెలకొంది. ఇలాంటి సమయంలో 1000 కోట్ల చారిత్రక చిత్రం తీసేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారు? ఈ స్థాయి సినిమాకు స్టార్ హీరో డేట్స్ ఇస్తారా ? అనే ప్రశ్నలు ఫిల్మ్ సర్కిల్స్‌లో తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం



ఈ ప్రాజెక్ట్ కాన్సెప్ట్ స్టేజ్ లో ఉందనే సమాచారం. ప్రొడ్యూసర్, స్టార్ కాస్ట్, షూటింగ్ ప్లాన్‌పై ఎలాంటి క్లారిటీ లేదు.
ఒకవేళ ఇది నిజంగానే పట్టాలెక్కితే శంకర్ కెరీర్‌కు తిరుగులేని రీఎంట్రీ కావొచ్చు ఇది కూడా శంకర్ డ్రీమ్ ప్రాజెక్టుల జాబితాలోనే నిలిచిపోవచ్చు. 'రోబో' తర్వాత శంకర్ సినిమాల్లో ప్రేక్షకులు కోరుకున్న మ్యాజిక్, ఎమోషన్, గ్రాండ్ విజన్ కనిపించలేదనేది సినీ విమర్శకుల అభిప్రాయం. ఇప్పుడు 'వేల్పారి'తో ఆయన మళ్లీ తన పాత ఫామ్ అందుకుంటారా లేదా అన్నది చూడాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215